నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 29.6°
కనిష్ఠం 12°

పెద్దపల్లి

శుక్రవారం 5, జనవరి 2018 ntnews.com ntpdpl.com పేజీలు : 16

→ 16

- ‘రాయదండి’కి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్
- ₹ 22.18కోట్లు విడుదల చేస్తూ జీవో జారీ
- ఎనిమిది గ్రామాల్లో 964ఎకరాలకు సాగు నీరు..
- అన్నదాతల్లో హర్షం
- కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం



జిల్లాకు మరో ఎత్తిపోతల

బీడు భూములను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్న రాష్ట్ర సర్కారు, రైతన్నల దశాబ్దాల కలను నెరవేరుస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టుతో త్వరలోనే వాటర్ హబ్‌గా మారనున్న జిల్లాలో తాజాగా కాల్వశ్రీరాంపూర్ మండలం రాయదండి ఎత్తిపోతల పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ, రూ. 22.18కోట్లు విడుదల చేసింది. ఇది పూర్తయితే వందలాది ఎకరాలు సస్యశామలం కానుండగా, రైతాంగం సంబురపడి పోతున్నది.

- పెద్దపల్లి ప్రతినిధి, నమస్తే తెలంగాణ



కొనసాగుతున్న సుందిళ్ల బ్యారేజీ నిర్మాణ పనులు

కలెక్టర్ శ్రీ దేవసేన

అధిగమిస్తేనే అగ్రస్థానం

→ 7

- కొత్త సారథి కలెక్టర్ దేవసేన ఎదుట సవాళ్లు
- కీలకంకానున్న ప్రాజెక్ట్‌ల డెడ్‌లైన్
- మిషన్ భగీరథలో స్పీడ్ పెరగాల్సిందే
- పథకాలపైనా పక్కా దృష్టిపెట్టాలి
- చివరి ఆయకట్టుకూ నీరందించాలి
- పూర్తికాని గొర్రెల గ్రౌండింగ్
- వైద్యశాఖకు చేయాలి చికిత్స!
- అడవి విస్తీర్ణం అంతంతే!

మిషన్ భగీరథలో భాగంగా ముర్మూర్ గ్రామంలో జరుగుతున్న ఫిల్టర్ బెడ్ పనులు

జిల్లా అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలవాలంటే కొత్త సారథి శ్రీ దేవసేన పలు అంశాలపై దృష్టి సారించాల్సి ఉన్నది. ఈ క్రమంలో పలు సవాళ్లను ఆమె సమర్థవంతంగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. కీలకమైన కాళేశ్వరం సహా పలు ప్రాజెక్టు పనులు వేగవంతం చేయడం, ప్రతిష్ఠాత్మక మిషన్ భగీరథ పథకాన్ని పరుగులు పెట్టించాల్సి ఉన్నది. అలాగే యాసంగిలో చివరి ఆయకట్టుకూ నీరందించడంతోపాటు విద్య, వైద్య రంగంపై దృష్టి సారించడం, జిల్లాలో రోజురోజుకూ తగ్గుతున్న ఆడపిల్లల సంరక్షణ, అటవీ విస్తీర్ణం పెంపు లాంటి అనేక అంశాలు దేవసేన పని తీరుకు పరీక్ష పెట్టనున్నాయి. - పెద్దపల్లి ప్రతినిధి, నమస్తే తెలంగాణ

బాల్యానికి భరోసానిద్దాం..

- మనిషి జీవితంలో వెలకట్టలేనిది బాల్యం
- బాలలు స్వేచ్ఛగా ఎదిగేలా బాటలు వేద్దాం
- హింస, లైంగిక వేధింపుల నుంచి రక్షిద్దాం
- పిల్లల రక్షణ చట్టం (పాక్సో)పై చైతన్యం చేద్దాం
- సమాజంలో మార్పు తీసుకొద్దాం



..మధ్యపేజీలో

‘మల్లన్న’ ఆలయానికి మహర్దశ

.. 3లో

- అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి
- తాజాగా ₹11కోట్లతో ప్రతిపాదనలు
- తీరనున్న భక్తుల ఇబ్బందులు

నలుగురికి జీవిత ఖైదు

- ఒకరిని హత్య చేసిన ఫలితం
- కరీంనగర్ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పు

7



..మధ్యపేజీలో

- ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులకు సర్కారు తీపికబురు
- నీట్, జేఈఈలో ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయం
- వందమందికి అవకాశం
- ఉమ్మడి జిల్లా కేంద్రంలో శిక్షణ కేంద్రం
- రెండు నెలల పాటు తర్ఫీదు

ఉన్నత విద్యకు ఇదే ప్రోత్సాహం

ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు రాష్ట్ర సర్కారు తీపి కబురు అందించింది. ప్రతిభ, పట్టుదల ఉండి ఉన్నత చదువుల కోసం శిక్షణ తీసుకోలేని వారికి నీట్, జేఈఈ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆసక్తి ఉన్న వందమందిని ఎంపిక చేయాలని ఆదేశాలు రాగా, ఇప్పటికే విద్యాధికారుల బృందం రంగంలోకి దిగింది. మార్చి 19 నుంచి ఉమ్మడి జిల్లా కేంద్రంలో తరగతులు ప్రారంభం కానుండగా, సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. - మంథని, నమస్తే తెలంగాణ

విద్యార్థులకు వైద్య పరీక్షలు

జూలపల్లి : పెద్దాపూర్‌లోని 'ఆదర్శ' పాఠశాల విద్యార్థులకు గురువారం రాష్ట్రీయ బాలా స్వస్తియ కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు రత్నాకర్, అనిత బాల బాలికలకు వేర్వేరుగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఆరోగ్యం గురించి సలహాలు, సూచనలు ఇచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ మురళీధర్, ఏఎన్ఎం, ఫార్మాసిస్టులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ పట్టణాధ్యక్షుడిగా పరమేశ్వర్



పెద్దపల్లి, నమస్తే తెలంగాణ : తెలంగాణ ముదిరాజ్ మహాసభ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడిగా నూనె పరమేశ్వర్‌ను నియమిస్తూ గురువారం జిల్లా అధ్యక్షుడు బల్ల సత్తయ్య ఉత్తర్వులు అందజేశారు. స్థానిక ఐబీ అతిథి గృహం ఆవరణలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశం, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బల్ల సత్తయ్య, రాష్ట్ర నాయకులు పుట్ట మొండయ్య, జిల్లా యువత అధ్యక్షుడు చొప్పరి సంపత్‌కుమార్ తదితరులు నూనె పరమేశ్వర్‌ను సన్మానించారు. ఇక్కడ నాయకులు గరిగంటి నర్సింహరాజు, వేల్పుల లక్ష్మీనారాయణ, కొలిపాక లక్ష్మీనర్సయ్య, గానవేన రాజేందర్, బూతగడ్డ సంపత్, కొలిపాక రాయమల్లు, కుంభం సంతోశ్, తూడి రవి, పిట్టల రమేశ్, కందుల సదానందం ఉన్నారు.

విజయవంతం చేయాలి

జూలపల్లి : పాత పింఛన్ విధానం కొనసాగించాలని కోరుతూ ఈ నెల 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో నిర్వహిస్తున్న 'ధర్మదీక్ష' కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్ పద్మావతి, ఉపాధ్యాయులు కలిసి అయుత ధర్మదీక్ష వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి రాజమల్లు, మండల అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీశైలం, వెంకటేశ్వర్లు, మహేందర్‌రెడ్డి, మోహన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

జూలపల్లి : సమస్యలు తీర్చాలని కోరుతూ గురువారం పెద్దాపూర్ ఆదర్శ పాఠశాలలో పని చేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓ 14 ప్రకారం పెరిగిన వేతనాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ నాగరాజు, వరప్రసాద్, సంకెండ్ల లక్ష్మీరాజం, రమేశ్ తదితరులు ఉన్నారు.

సినిమాలు

పెద్దపల్లి

శ్రీనివాస	ఎంసీప
సంగీత	హలో

గోదావరిఖని

రాజేశ్	మహానుభావుడు
శ్రీనివాస	టైగర్
న్యూ అశోక	ఎంసీప
ఊర్వశి	హలో

కమాన్‌పూర్

వెంకటేశ్వర	హలో


భూ రికార్డుల ప్రక్షాళన గ్రామసభలు

ఓదెల : మండలంలోని కనగర్తి, గుంపుల గ్రామాల్లో గురువారం రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఇందులో గతంలో దరఖాస్తులు చేసుకున్న రైతుల విరాసత్ పత్రాలను అందజేశారు. అలాగే తప్పొప్పులను సరి చేసిన 1బీ పత్రాలను రైతులకు అందజేశారు. ఇంకా ఏమైనా అభ్యంతరాలుంటే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా అధికారులు కోరారు. గ్రామసభల్లో తహసీల్దార్ శ్రీనివాసరావు, సర్పంచ్‌లు పుప్పాల శంకర్, ఉప్పుల సంపత్‌కుమార్, నయాబ్ తహసీల్దార్ వసంతరావు, గిర్దావర్లు వెంకట్రాజం, ఉమాపతి, వీఆర్ఓ జీవన్, నాయకులు చొప్పరి రాజయ్య, ఆరెల్లి మొండయ్యగౌడ్, బండ నిఖిల్ పాల్గొన్నారు.

ఎలిగేడు : మండలంలోని సుల్తాన్‌పూర్‌లో తహసీల్దార్ ఆర్. సురేశ్, ముప్పిరితోటలో నయాబ్ తహసీల్దార్ వి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్‌లో పేర్ల నమోదు, విరాసత్, సర్వేనెంబర్లు, పట్టా నెంబర్లలో తప్పొప్పుల సవరణ తదితర అంశాలపై గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ అమ్జద్, సర్పంచులు పూరెళ్ల వెంకటయ్య, పెద్ది అనిత సమ్మయ్య, ఉప సర్పంచులు లచ్చయ్య, వెంకటేశ్వర్‌రావు, ఎంపీటీసీలు రామిడి వెంకట్రామిరెడ్డి, పల్లె వరలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, వీఆర్వోలు వెంకట్రావ్, ప్రసాద్, తిరుపతి, సురేశ్, వీఆర్ఏలు పాల్గొన్నారు.



రైతులకు 1బీ పత్రాలను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు



దరఖాస్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్ సురేశ్

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

■ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి

సుల్తానాబాద్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపైనే ఉన్నదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సుల్తానాబాద్‌లో గురువారం భారతీయ జనత యువమోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం కోట రాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, పార్టీకి వెన్ను దన్ను యువతనేననీ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలను యువత ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ కీలకంగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కోట రాంరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మీస అర్జుణ్‌రావు, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి దూది శ్రీకాంత్‌రెడ్డి, కట్కూరి సునీల్‌రావు, కర్రె సంజీవరెడ్డి, ఆది కేశవరావు, కడారి అశోక్‌రావు, చింతల లింగారెడ్డి, యెగుర్ల శైలేందర్ యాదవ్, పిట్టల రమేశ్, మండల బీజేవైఎం అధ్యక్షుడు పున్న సంతోష్, రంజిత్‌రెడ్డి, చిలువేరి సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి

టీపీ యూఎస్ మహాసభలు విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న టీపీ యూఎస్ జిల్లా అధ్యక్షుడు సందీప్

పెద్దపల్లి టౌన్ : హైదరాబాద్‌లోని లలితకళా వేదికలో ఈ నెల 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం పదో వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మాదాసి సందీప్ పిలుపునిచ్చారు. పెద్దపల్లిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వార్షికోత్సవ సభలో అసంఘటిత కార్మికుల ఆర్థిక, సామాజిక పరిస్థితిపై చర్చించనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ ఉద్యోగులకు పీఎస్, ఆరోగ్య బీమా, సెలవులు, పెన్షన్, బోనస్, ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలు ప్రైవేట్ యజమాన్యాలు కల్పించడం లేదనీ, వాటిపై రాష్ట్ర నాయకులు సుదీర్ఘంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభకు జిల్లాలోని ప్రైవేట్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటిపల్లి రాజేందర్, కార్యదర్శులు కొట్టె శంకర్, సతీశ్, కొండేటి రాజయ్య, నాయకులు రాపెల్లి రాజ్‌కుమార్, మొల్గూరి ప్రకాశ్ తదితరులున్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ

పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి మండలంలోని హన్మంతునిపేట గ్రామంలో అయ్యప్పస్వాములు గురువారం పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి 18 మెట్లలో స్వామి వారిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్పస్వాములు స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తితో చేసిన శరణుఘోష మారుమోగింది. ఇక్కడ స్వాములు వీరాచారి, సత్యం, సతీశ్, రమేశ్, కుమార్, లక్ష్మణ్, చంద్రయ్య, కొమురయ్య, సదయ్య, నారాయణరావు, వెంకటాచారి, భక్తులు పాల్గొన్నారు.



పడిపూజ నిర్వహిస్తున్న అయ్యప్పస్వాములు

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



ఆటో అందజేస్తున్న రఘువీర్‌సింగ్

జూలపల్లి : యువతీ, యువకులు స్వయం ఉపాధి పథకాలు అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ పిలుపునిచ్చారు. తేలుకుంట గ్రామ పంచాయతీ పరిధి చీమలపేట గ్రామానికి చెందిన లంక శ్రీనివాస్‌కు ప్రభుత్వం రాయితీపై బ్యాంక్ ద్వారా రుణం మంజూరు చేసింది. ఈ క్రమంలో రఘువీర్‌సింగ్ గురువారం శ్రీనివాస్‌కు ట్రాలీ ఆటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతికి రాయితీపై రుణాలు అందించి ఆదుకుంటుందని పేర్కొన్నారు.

బోరు పనుల ప్రారంభం

ఓదెల : కొలనూర్ గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోని 3వ వార్డులో బోర్ వేయడానికి గురువారం పనులను సర్పంచ్ ఖైరున్నీసా ప్రారంభించారు. పంచాయతీ 14వ ఆర్థిక సంఘ నిధులతో బోర్ వేయడానికి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. తాగునీటి అవసరాలను గుర్తించి ఈ బోర్ వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇక్కడ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె సంజీవరెడ్డి, వార్డు సభ్యులు పల్లపు కొమురయ్య, పుల్ల సదయ్యగౌడ్, కొల్లూరి మధునయ్య, నాయకులు కోమాళ్ల మధుసుదన్, దుర్శేటి నర్సయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్ల కార్యవర్గం



ల్యాబ్ టెక్నీషియన్స్ నూతన కార్యవర్గ సభ్యులు

పెద్దపల్లి టౌన్ : తెలంగాణ ప్రభుత్వ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ కొత్త కార్యవర్గాన్ని గురువారం జిల్లా కేంద్రంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఎండీ సలీం ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడుగా వి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వి కృష్ణకుమార్, ఉపాధ్యక్షులుగా ఎస్ సుజాత, కోశాధికారిగా జుల్ఫికర్‌లు ఎన్నికైనారు. కొత్తగా ఎన్నికైన ప్రభుత్వ లాబ్ అసోసియేషన్ కార్యవర్గానికి పెద్దపల్లి డీఎంహెచ్ఓ ప్రమోద్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

చీరల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని మొట్లపల్లి శ్రీలక్ష్మి కోలాట బృందం 30 మంది మహిళలకు ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ ఉచితంగా ఇచ్చిన చీరలను సర్పంచ్ ముద్దసాని స్వరూప గురువారం గ్రామంలో అందజేశారు. కోలాటం ఆటల వల్ల గ్రామాల్లో సందడి నెలకొందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అనుముల రాజయ్య, సదయ్య, నాయకులు ముద్దసాని రాజయ్య, గోనే శ్యాం, నార్ల సతీశ్, గాదర్ల ఓదెలు, పోగుల రాజయ్య, రాజేశం తదితరులు ఉన్నారు.

ఐదు రోజులు విద్యుత్‌కు అంతరాయం

జూలపల్లి : మండలంలో శుక్రవారం నుంచి ఈ నెల 9 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రవిచందర్ తెలిపారు. ప్రతి రోజు జూలపల్లి, కాచాపూర్, తేలుకుంట, లోకపేట సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. మండలంలో 400 కేవీ లైన్ తీగలు లాగే పనులు కొనసాగుతాయని వెల్లడించారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని ఏఈ కోరారు. అలాగే మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ కార్యాలయంలో విద్యుత్ రంగ సమస్యల పరిష్కారం కోసం సదస్సు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వినియోగదారులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

'మల్లన్న' ఆలయానికి మహర్దశ

- అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి
- తాజాగా రూ.11కోట్లతో ప్రతిపాదనలు
- తీరనున్న భక్తుల ఇబ్బందులు



ఓదెల మల్లికార్జునస్వామి ఆలయం

ఓదెల : జిల్లాలో ప్రధాన దేవాలయంగా వెలుగొందుతున్న ఓదెల మల్లికార్జునస్వామి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న తరుణంలో ఓదెల మల్లన్న ఆలయాన్ని కూడా మరింత అభివృద్ధి పర్చడానికి కొత్త పాలకవర్గం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సహకారంతో వివిధ అభివృద్ధి పనులకు రూ. 11 కోట్లతో ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. చైర్మన్ ఆళ్ల రాజిరెడ్డి ఇటీవల ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో కలిసి దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ప్రతిపాదనల నివేదికలను అందజేశారు. బంగారు పోశమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 5 లక్షలు, ప్రకార మండపం నిర్మాణానికి రూ. 1.10 కోట్లు, మధున పోశమ్మ దేవాలయ పునఃనిర్మాణానికి రూ. 15 లక్షలు, భక్తులు స్నానాలు ఆచరించడానికి కోనేరు నిర్మాణానికి రూ. 38లక్షలు, ఆలయ ఆవరనలో భక్తుల తాగునీటి ఇబ్బందులు తొలగించడానికి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి రూ. 50 లక్షలు, భక్తులు విడిది చేయడానికి ఎండ, వానల నుంచి రక్షణ కోసం నాలుగు 'గాలి వాల్యూమ్' షెడ్స్ నిర్మాణాలకు రూ. 92 లక్షలు, మరుగుదొడ్లను నిర్మించడానికి రూ. 15 లక్షలు, యాత్రికులకు గదుల వసతి కల్పించడానికి 60 గదులను నిర్మించడానికి రూ. 6 కోట్లు, రాజగోపురం ఐదో అంతస్తు నిర్మాణాలకు రూ. 44 లక్షలు, మూడో అంతస్తుకు రూ. 75 లక్షలతో ఎస్టిమెట్ వేయించి ప్రభుత్వానికి అందజేశారు. మల్లన్న జాతర గతంలో కేవలం వేసవి కాలంలో ఉగాది నుంచి జూలై నెల రెండో ఆదివారం వరకు మాత్రమే సాగుతుండేది. కానీ, మారిన పరిస్థితుల కారణంగా ఈ ఆలయానికి భక్తులు సంవత్సరం పొడుగునా వస్తుండడం, జిల్లాల పునర్విభజన తర్వాత పెద్దపల్లి జిల్లాలో ప్రధాన దేవాలయంగా వెలుగొందుతుండడంతో ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. త్వరలోనే రూ. 11 కోట్ల ప్రతిపాదనల్లో కొన్నింటికీ ఎమ్మెల్యే సహకారంతో నిధులు మంజూరు కానున్నట్లు చైర్మన్ రాజిరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తమ పాలక వర్గం చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- సర్పంచ్ సర్వోత్తమరెడ్డి
- ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరం



మాట్లాడుతున్న సర్పంచ్ సర్వోత్తమరెడ్డి

పెద్దపల్లి రూరల్ : పరిసరాల పరిశుభ్రతతోనే ఎలాంటి వ్యాధులు రావని సర్పంచ్ సర్వోత్తమ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శీతాకాల శిబిరాన్ని మండలంలోని పెద్దబొంకూర్‌లో నిర్వహించారు. కళాశాల విద్యార్థులు ఏడు రోజులుగా పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ, పిచ్చి మొక్కలను తొలగించి, మొక్కలు నాటారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం శీతాకాల శిబిరం ముగింపు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు సమాజసేవ చేయడంపై శిబిరం నిర్వహించడంపై అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ప్రిన్సిపాల్ చంద్రకళ, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి నరహరి, అధ్యాపకురాలు ప్రసున్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న కళాశాల విద్యార్థులు

సమ్మక్క - సారలమ్మకు పూజలు



సమ్మక్కసారలమ్మ గద్దె వద్ద పూజలు చేస్తున్న సర్పంచ్ అజయ్, గ్రామస్తులు

సుల్తానాబాద్ రూరల్ : రెండేళ్లకు ఒకసారి నిర్వహించే సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద గురువారం పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ అజయ్‌గౌడ్ జాతర ఉత్సవాల్లో భాగంగా ఎదురుపిల్లతో మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. తాగునీటి వసతితో పాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు, పారిశుధ్యం, వసతిలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి జాతరకు వచ్చే భక్తులకు రవాణాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆర్టీసీ అధికారులతో చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కల్లెపెల్లి జానీ, ఉప సర్పంచ్ తిరుపతి, గ్రామస్థులు వీరగోని రమేశ్‌గౌడ్, పులి వెంకటేశం, ఆది రమణారావు, బొల్లం లక్ష్మణ్, సందవేని లక్ష్మణ్, సత్యనారాయణరావు, కన్న అశోక్‌గౌడ్, కొమురవెల్లి చక్రాధర్, కనుకయ్య, వెంకటేశం, శ్రీనివాస్, లింగయ్య, రాజేశం, నర్సయ్య, మల్లిఖార్జున్ గ్రామస్తులు తదితరులున్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

సుల్తానాబాద్ : నిరుపేదలకు దుప్పట్లు అందించి ఆదుకోవడం అభినందనీయమని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు పేర్కొన్నారు. టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ అయిల రమేశ్ 60వ జన్మదిన వేడుకలను సుల్తానాబాద్‌లో గురువారం పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, స్వీట్లు పంచి పెట్టారు. ఇక్కడ పద్మశాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్, మండల అధ్యక్షుడు గుండా మురళి, పట్టణ అధ్యక్షుడు ఆడెపు అంబదాసు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు పెగడ చందు, తుమ్మ రాజ్‌కుమార్, వెంగళ లింగమూర్తి, ఆడెపు శ్రీనివాస్, చిలగాని విశ్వనాథ్, కామని రాజేంద్రప్రసాద్, పెగడ పర్శరాం, మాటేటి శ్రీనివాస్, కామని వెంకటరమణ, బొల్లి నగేశ్, కట్ల శ్రీనివాస్, కామని అనిల్ తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న బిరుదు రాజమల్లు, అయిల రమేశ్

దేశాభివృద్ధికి యువత పాత్ర కీలకం

- వివేకానందుడి స్ఫూర్తితో ముందుకువెళ్లాలి
- డాక్టర్ సేలం నంజుదెయ్య సుబ్బారావు



మాట్లాడుతున్న డాక్టర్ సేలం నంజుదెయ్య సుబ్బారావు

పెద్దపల్లి, నమస్తే తెలంగాణ : పట్టుదలతో లక్ష్య సాధన కోసం ముందుకెళ్లే యువత దేశాభివృద్ధికి కీలకమని నేషనల్ యూత్ ప్రాజెక్ట్ వ్యవస్థాపక(ఎన్‌వైపీ)అధ్యక్షుడు డాక్టర్ సేలం నంజుదెయ్య సుబ్బారావు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవణ ఆవరణలో గురువారం లయన్స్ క్లబ్ ఎలైట్, గాయత్రి విద్యా సంస్థలు, ఎన్‌వైపీ ఆధ్వర్యంలో జాతీయ యువజన వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన గాంధేయవాది, స్వతంత్ర్య సమరయోధి, శాంతి దూత, న్యూఢిల్లీ ఎన్‌వైపీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సేలం నంజుదెయ్య సుబ్బారావు మాట్లాడుతూ, స్వామి వివేకానంద బోధనలను యువత ఆదర్శంగా తీసుకుని నవ సమాజ నిర్మాణానికి కృషిచేయాలన్నారు. జాతీయ యువజన వారోత్సవాలల్లో భాగంగా 'జాతి నిర్మాణంలో యువత' పాత్ర అనే అంశంపై పలు సూచనలు, సలహాలను సేలం నంజుదెయ్య సుబ్బారావు వివరించారు. కార్యక్రమంలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్ తెలంగాణ అధ్యక్షుడు యాదవరాజు, పెద్దపల్లి లయన్స్ క్లబ్ ఎలైట్, గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ కావేటి రాజగోపాల్, లయన్స్ క్లబ్ సభ్యులు కంకటి శ్రీనివాస్, ఘంటా నారాయణ, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.

కార్యదర్శి సస్పెన్షన్‌పై విచారణ

ఎలిగేడు : మండలంలోని నర్సాపూర్ పంచాయతీ కార్యదర్శి పున్నమయ్య సస్పెన్షన్‌పై గురువారం సుల్తానాబాద్ ఎంపీడీఓ బి. వినోద్ ఎలిగేడు మండల పరిషత్ కార్యాలయంలో విచారణ జరిపారు. పంచాయతీ కార్యదర్శి పున్నమయ్య గతేడాది నవంబర్ 2 నుంచి 14వ తేదీ వరకు ఎలాంటి అనుమతి లేకుండా విధులల్లో నిర్లక్ష్యం చేసిన విషయంపై స్థానిక ఎంపీడీఓ ఆర్. వేణుగోపాల్‌రావు ఆ నివేదికను జిల్లా పంచాయతీ అధికారి వేముల సుదర్శన్‌కు పంపించారు. ఆ నివేదిక ఆధారంగా అప్పటి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్. ప్రభాకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి పున్నమయ్యను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శి పున్నమయ్య సస్పెన్షన్‌కు గల కారణాలు, విధుల్లో నిర్లక్ష్యం తదితర అంశాలపై వినోద్ విచారణ చేశారు. ఈ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు చెప్పారు. ఇక్కడ ఎంపీడీఓ వేణుగోపాల్‌రావు ఉన్నారు.

7న వేలం

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని మీర్జంపేట సమ్మక్క సారలమ్మ జాతరలో సరుకులు విక్రయించుకునేందుకు ఈ నెల 7న వేలం నిర్వహిస్తున్నట్లు జాతర కమిటీ చైర్మన్ గూడెపు జనార్ధన్‌రెడ్డి, సభ్యులు పులి రాములు, నరెడ్ల శంకర్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 31 నుం మీర్జంపేటలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా కొబ్బరికాయలు, కోళ్లు, బెల్లం తదితరాల కోసం నిర్వహించే వేలంలో పాల్గొనే వారు ఉదయం 8 గంటలకు హాజరుకావాలని కోరారు.

NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

Continue From Dec 30th (2017)

24) **(A):** Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast, mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex, lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes, diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere
4) Both 1 &2

29) Select the correct option

	II
a) Synapsis	1) Anaphase-II
b) Synthesis of RNA and protein	2) Zygotene
c) Action of enzyme recombinase	3) G2 – phase
d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
	5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5
3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms
4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H_2S & CO_2 to form carbohydrates, water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO2 into organic acid in night and releasing Co2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure

A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O2 & CO2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	2) Allergic reactions
c) Neutrophils	3) Responsible for immune response
d) Lymphocytes	4) Phagocytic cells
e) Monocytes	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II, and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
	q) Carries oxygenated blood from lungs
b) Inferior Vena Cava	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
c) Pulmonary Artery	
	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium
d) Pulmonary Vein	

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

42) Match the columns

Column I	Column II
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosurria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood

A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation, that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc 4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber, the potential on the inner side of plasma membrane would change
1) First negative, then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative, then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin.

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3

ఉదా: $A = \{1, 2, 3, 4\}$, n = 3

A ఉపసమితుల సంఖ్య $=\{\emptyset, \{1\}, \{2\}, \{3\}, \{1, 2\}, \{2, 3\}, \{1, 3\}, \{1, 2, 3\}\}$

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య $= 2^n-1 = 2^3-1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య $= 2^n-1 = 2^3-1= 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య $= 2^n-2 = 2^3-2 = 6$

8. ఘాత సమితి

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

ఉదా:

$A = \{1, 2\}$

ఉపసమితుల సంఖ్య $=\{\emptyset , \{1\}, \{2\},\{1, 2\}\}$

$P(A) = \{\emptyset, \{1\}, \{2\}, \{1, 2\},$

గమనిక: n(A) = x అయితే $[n(P(A))] = 2^x$

ఉదా:

n(A) = 2 అయితే $[n(P(A))] = 2^2 = 4$

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

తుల్య సమితులు అన్ని సమ సమితులేనా?

సమితులు-సంబంధాలు

- ✔ సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- ✔ జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి

సునర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- ✔ సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- ✔ సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

ఉదా:

$A= \{2, 4, 6, 8\}$

$K= \{a, e, i, o, u\}$

R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. కింది వాటిలో ఏది సమితి?

ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు

బి. కొన్ని వాస్తవ సంఖ్యలు

సి. ఇండియాలోని అందమైన యువకులు

డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)

1. జాబితా రూపం/రోస్టర్ రూపం

- ✔ సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.

$A= \{a, e, i, o, u\}$ – జాబితా రూపం/ రోస్టర్ రూపం

$N = \{1, 2, 3, 4, ...\}$ – జాబితా రూపం

2. లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం

- ✔ సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:

$A= \{a, e, i, o, u\}$ – జాబితా రూపం

A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం

$N = \{1, 2, 3, 4, ...\}$

N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:

- ✔ ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ✔ ∉ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: $X =\{1,2,3,4,5\}$

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా 3εX గా రాస్తాం.

3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా 6∉X గా రాస్తాం.

సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)

1. పరిమిత సమితి

- ✔ ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?

ఎ. $A= \{x/x\varepsilon Z, x^2 < 30\}$



బి. $K= \{x/x\varepsilon R, x^2 =1\}$

సి. $R= \{x/x\varepsilon N, x+1=2\}$

డి. పైవన్నీ

సమాధానం: డి

2. అపరిమిత సమితి

- ✔ ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:

$N =\{1,2,3,4, ...\}$

$Z = \{.......-3, -2, -1, 0, 1, 2, 3, ...\}$

$W = \{0, 1, 2, 3, ...\}$

3. శూన్య సమితి

- ✔ మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని Ø, { } లతో సూచిస్తారు.

ఉదా:

1. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. {Ø} బి. {0} సి. Ø డి. పైవన్నీ

2. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}

బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}

సి. $R= \{x/x\ \varepsilon N, x+2=2\}$

డి. పైవన్నీ

సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. ఏక మూలక సమితి

- ✔ ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.

ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}

బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {0}

సి. $R= \{x/x\ \varepsilon N, x^2=4\}$

డి. పైవన్నీ

సమాధానం:డి

2. విశ్వసమితి

- ✔ ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదా: μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}

A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. సమ సమితులు

- ✔ A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, B లను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

ఉదా-1:

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}

B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}

C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ

- ✔ జాబితారూపం $A = \{f, o, l, w\}$
- ✔ జాబితారూపం $B = \{w, o, l, f\}$
- ✔ జాబితారూపం $C = \{f,o,w,l\}$

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా-2:

$E = \{a, e, i, o, u\}$

F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

వివరణ

$E = \{a, e, i, o, u\}$, $F = \{a, e, i, o, u\}$

E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ✔ ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- ✔ A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: $A = \{1, 2, 3, 4\}$ అయితే n(A) =4

1. $K = \{1, 2, 2, 3, 3, 4\}$ అయితే n(A) =?

సమాధానం: $K = \{1, 2, 3, 4\}$ = n(A) =4

2. R= {x/x ε mathematics} అయితే n(A) =8

ప్రశ్నలు

1. n(Ø) =

ఎ. 0 బి. 1 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

2. $V= \{X/X\ \varepsilon Q, 0<X<2\}$ అయితే n(V) =?

సమాధానం: $n(V) = \infty$

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు

1. $B = \{X/X\ \varepsilon N, X+4 = 2\}$ అయితే n(B) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: బి

వివరణ

x+4 = 4 $N = \{1, 2, 3, ...\}$

0+4 = 4 but 0 ∉N

n(B) = 0

2. $C = \{X/X\ \varepsilon W, X+4 = 4\}$ అయితే n(C) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

వివరణ

x+4 = 4

0+4 = 4 so that 0εN

$w = \{0, 1, 2, 3 ....\}$

n(c) = 1

3. $F = \{X/X\ \varepsilon IR, X2 = 1\}$ అయితే n(F) =

ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

సమాధానం: బి

వివరణ

$F = \{x/x\ \varepsilon IR, x2 = 1\}$ – లాక్షణిక రూపం

1εIR , 12 = 1 ; -1εIR, (-1)2 = 1

$F = \{1, -1\}$

n(F) = 2

బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571



4. తుల్య సమితులు

- ✔ A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.
- ✔ అంటే A, B ల మధ్య అన్వేక సాదృశ్యం ఉండాలి.
- ✔ A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<———>B లేదా (A~B) తో సూచిస్తారు.

ఉదా: $A = \{1, 2, 3, 4\}$, $B = \{a,b,c,d\}$ అయితే n(A)=4, n(B) = 4

- ✔ n(A)= n(B)
- ✔ కావున A, Bలు తుల్య సమితులు.

A<———>B

గమనిక:

- ✔ సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. ఉప సమితి

- ✔ B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- ✔ దీనిని గుర్తు పరంగా $B\subset A$

ఉదా:

1. $A = \{1, 2, 3, 4,5, 6\}$, $B = \{2, 4, 6\}$
   $B\subset A$ అవుతుంది.
2. $B = \{2, 4, 6\}$, $B = \{2, 4, 6\}$
   $B\subset A$

గమనిక:

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.
   $A\subset A$ (పరావర్తన ధర్మం)
2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. క్రమోప సమితి

- ✔ $B\subset A$, $B\neq A$ అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:

$A = \{1, 2, 3, 4,5, 6\}$, $B = \{1, 3, 5\}$

$B\subset A$, $B\neq A$

7. ఉన్నత సమితి

- ✔ B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా $A\supset B$ అని రాస్తారు.

ఉదా:

1. $A = \{1, 2, 3, 4\}$, $B = \{1, 2, 3\}$
   $B\supset A$, $B\neq A$
   B, Aకు క్రమోప సమితి.
   A, Bకు ఉన్నత సమితి. $A\supset B$
2. $A = \{1, 2, 3, 4\}$, $B = \{1, 2, 3, 4\}$
   $B\subset A$, B=A
   B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:

1. $A\subset B$, $B\subset A$ అయితే A=B అవుతుంది. దీనినే ప్రతిసౌష్టవ ధర్మం అంటారు.
2. $A\subset B$, $B\subset C$ అయితే $A\subset C$ అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.
3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య $=2^n$

ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య $= 2^n-1$

iii. క్రమోప సమితుల సంఖ్య $= 2^n-1$

iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య $= 2^n-2$

ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్
- ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

జూలపల్లి : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాడిన ఉపాధ్యాయుల పాత్ర కీలకమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ పేర్కొన్నారు. పెద్దాపూర్‌లోని ఆదర్శ పాఠశాలలో గురువారం 'ఎస్టీయూ' ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్-2018 విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజాన్ని చక్కదిద్దడంలో ఉపాధ్యాయులు అంకితాభావంతో పని చేయాలని కోరారు. ఉపాధ్యాయ రంగ సమస్యలు తీర్చడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదన్నారు. ఇక్కడ ఎస్టీయూ సంస్థ జిల్లా అధ్యక్షుడు పీఆర్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి కాల్వ లక్ష్మణ్, మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ పల్లె రాములు, ఎంఈఓ గంగాధర్‌రెడ్డి, నాయకులు మూల మహేందర్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, రాజు, మురళీధర్, సదానందం, లక్ష్మణ్, శ్రీలత, నర్మదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్..

కలెక్టరేట్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను జిల్లా కేంద్రంలోని విద్యాధికారి కార్యాలయంలో గురువారం డీఈఓ వెంకటేశ్వర్‌రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇనుగుర్తి గంగాధర్, గొల్కొండ శ్రీధర్, జిల్లా కార్యవర్గసభ్యులు టి. రాణి సుజాత, జి. సీతారాములు, ఎండీ. జావిద్, డిక్కు, టి. శ్రీనివాస్, రాజేందర్ ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పెద్దపల్లిలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ వెంకటేశ్వర్‌రావు



జూలిపల్లిలో ఆవిష్కరిస్తున్న చేస్తున్న రఘువీర్‌సింగ్

ఓటరుగా నమోదు చేసుకోవాలి

కలెక్టరేట్ : జిల్లాలో 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి డీఆర్వో బైరం పద్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 2018 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ యువకులను అధికారులు గుర్తించి ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. జనవరి 25న నిర్వహించే 8వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల్లో 18 ఏళ్లు నిండి ఓటు హక్కు నమోదు చేసుకున్న ఓటర్లందరినీ సన్మానించి, గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 18 ఏండ్లు నిండిన యువతీ యువకులంతా నిర్ణీత ఫారం-6 నమూనాలో వయసు నిర్ధారిత సర్టిఫికెట్లతో సంబంధిత బూత్ స్థాయి అధికారికి గానీ, తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయంలో గానీ దరఖాస్తులను సమర్పించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు నేరుగా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని www.ceotelangana.nic.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు సమర్పించి ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలని ఇన్‌చార్జి డీఆర్ఓ సూచించారు.

ఏఎస్ఐగా బాధ్యతలు



ఏఎస్ఐకి స్టార్ అమర్చుతున్న సీఐ మహేశ్

ధర్మారం : పెద్దపల్లి సీఐ ఎడ్ల మహేశ్ ధర్మారం నూతన ఏఎస్ఐ మార్కొండ కిషన్‌కు గురువారం స్టార్ అమర్చారు. కిషన్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేస్తూ ఇటీవల ఏఎస్ఐగా పదోన్నతిని పొందిన విషయం తెలిసిందే. దీంతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో ఏఎస్ఐ కిషన్‌కు సింగిల్ స్టార్‌ను అమర్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిషన్ సీఐతో పాటు శాఖ ఉన్నతాధికార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

రాయితీపై జింక్ సల్ఫేట్

ధర్మారం : మండల కేంద్రంలోని నంది మేడారం సింగిల్ విండో గోదాంలో రాయితీపై పంపిణీ చేయటానికి 4 టన్నుల జింక్ సల్ఫేట్ సిద్ధంగా ఉన్నదని మండల వ్యవసాయ అధికారి సాయి సంతన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జింక్ సల్ఫేట్ కావాల్సిన రైతులు తమ పట్టా దారు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సమర్పిస్తే టోకెన్లు ఇస్తారనీ, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన వివరించారు.

అథ్లెటిక్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ధర్మారం : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎల్.అఖిల రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ పోటీలకు ఎంపికయింది. ఈ విద్యార్థిని గత నవంబర్ 28న పెద్దపల్లిలో నిర్వహించిన అండర్ -14 జిల్లా స్థాయి అథ్లెటిక్ విభాగం షార్ట్ పుట్, డిస్కస్‌త్రోలో ప్రతిభను కనబర్చి జిల్లా ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. కాగా, విద్యార్థిని అఖిల ఈ నెల 8,9 తేదీలలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరుగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లో పాల్గొంటుంది. ఈ విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. దీనా గురువారం పాఠశాల ఆవరణలో అభినందించారు. ఇక్కడ పీఈటీ బైకని కొమురయ్య, వృత్తి విద్య వ్యాయామ ఉపాధ్యాయుడు సంజీవ రావు తదితరులు ఉన్నారు.



అఖిలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ దీనా

'ఎర్రోళ్ల'ను కలిసిన జిల్లా నేతలు



ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న నల్లా మనోహర్‌రెడ్డి

జూలపల్లి : ఎస్సీ, ఎస్టీ కమీషన్ రాష్ట్ర చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను గురువారం టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత, జూలపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు నల్లా మనోహర్ రెడ్డి, జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాటకుల అనిల్ హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌కు వారు పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. దళితుల అభ్యున్నతికి నిరంతరంగా పాటుపడుతూ పదవికి వన్నె తేవాలని ఆకాంక్షించారు.

విద్యా ప్రమాణాలతో పాఠశాలల పరిరక్షణ

ఎలిగేడు : ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యా ప్రమాణాలకు అనుగుణంగా విద్యను అందించినప్పుడే పాఠశాలల పరిరక్షణ జరుగుతుందని రాష్ట్ర పరిశీలన బృందం సభ్యుడు మనోహరాచారి పేర్కొన్నారు. ఎలిగేడు ప్రభుత్వ ఉన్నత, ప్రభుత్వ ప్రాథమిక, నర్సాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలను గురువారం రాష్ట్ర పరిశీలన బృందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయులు బోధించే పద్ధతులు, విద్యార్థుల గ్రేడింగ్, విద్యార్థులు చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలపై బృందం నిశితంగా పరిశీలించింది.ఇక్కడ ఎంఈఓ కవిత, హెచ్‌ఎంలు సామ వెంకట్రామిరెడ్డి, ముత్తోజు రవీందర్, కుమారస్వామి, సీఆర్‌పీలు లక్ష్మీనారాయణ, యూసుఫ్, ఐఈఆర్‌టీ సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

మంథని

ntnews.com ntpdpl.com

మీ కష్టాల్లో తోడుంటా..

- సుందిళ్లను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- మంథని ఎమ్మెల్యే మధు
- కొనసాగుతున్న 'మన ఊరు - మన ఎమ్మెల్యే'

రామగిరి: పేదింటి బిడ్డగా వారి సమస్యలు తెలుసుననీ, వారి కష్టాల్లో తోడుంటానని ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. కమాన్‌పూర్ ఉమ్మడి మండలంలోని పెద్దంపేట, సుందిళ్ల, ముస్త్యాల, జల్లారం గ్రామాల్లో గురువారం 'మన ఊరు – మన ఎమ్మెల్యే' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడారు. నియోజకవర్గంలో ఏళ్ల తరబడి పాలించిన ప్రజాప్రతినిధులు ఏనాడు సింగరేణి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసిన దాఖలాలు లేవన్నారు. తాను గెలిచిన నాటినుంచి నిర్వాసిత గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషి ఏమిటో మీరే ప్రత్యేక్షంగా చూశారన్నారు. అలాగే సుందిళ్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే పెద్దఎత్తున నిధులు కేటాయించామనీ, రానున్న కాలంలో సుందిళ్లను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గోదావరి తీరాన నిర్మిస్తున్న బ్యారేజీతో పర్యాటకుల సందడి పెరగనుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రతి గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలను అందించాలనే సంకల్పంతోనే తన తల్లి పేర పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేశానన్నారు. రానున్న మార్చి నెలలో నియోజకవర్గంలోని 200 మందికి సామూహిక వివాహాలను చేయనున్నామన్నారు.



సుందిళ్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుట్ట మధు

టీఆర్ఎస్‌లో చేరికలు

ఈ సందర్భంగా సుందిళ్ల గ్రామ హమాలీ సంఘానికి చెందిన సుమారు 30 మంది సభ్యులతో పాటు వివిధ గ్రామాల్లోంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులు టీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే మధు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేకల సంపత్‌యాదవ్, సర్పంచులు రుద్రభట్ల సునీత, జగన్నాధుల మల్లయ్య, సుంకరి మాధవి, ఎంపీటీసీలు బాకం రాజేశం, ఎలువాక ఓదెలు, ఊట్ల గోపాల్‌రెడ్డి, రామగిరి, కమాన్‌పూర్ మండల పార్టీ అధ్యక్షులు పూదరి సత్యనారాయణ గౌడ్, పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, కమాన్‌పూర్ ఉమ్మడి మండల మాజీ అధ్యక్షులు దాసరి రాజలింగు, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ మేదరబోయిన కుమార్‌యాదవ్, నాయకులు ఇనగంటి రామారావు, ఇనగంటి భాస్కర్‌రావు, కొట్టె భూమయ్య, ఆసం తిరుపతి, రఘుప్రసాద్, మహేశ్, రామగిరి నాగరాజు, ఇబ్రమీమ్, కొండ శ్రీనివాస్, జుంగం ఎల్లాగౌడ్, తోట శ్రీనివాస్, కామ తిరుపతి, పిడుగు రాజయ్య, వేముల గట్టయ్య, సుమన్, బుర్ర ముత్యాలు, బొల్లపెల్లి శంకర్‌గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే మధు

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



మాట్లాడుతున్న డీపీఓ సుదర్శన్

మంథని రూరల్: ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సుదర్శన్ సూచించారు. గురువారం మండలంలోని కన్నాల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిసరాల పరిశుభ్రతపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ఇంటి పన్నులు వసూలు చేయాలని సూచించారు. పోతారం గ్రామంలో సైతం గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయరావు, సర్పంచులు మాచిడి రమేశ్, ఎడ్ల శ్రీలత, ఎంపీటీసీ పోయిల శారద, శ్రీరాంభట్ల సంతోషి, కార్యదరశి ఆనంద్‌చారి, నాయకులు పొయిల బాపు, ఎడ్ల సత్యనారాయణతో పాటు పలువురు ఉన్నారు.

దరఖాస్తు చేసుకోండి



మాట్లాడుతున్న తహసీల్దార్

మంథని రూరల్: కాకర్లపల్లి గ్రామానికి ప్రభుత్వం ద్వారా 25 డబుల్ బెడ్రూం మంజూరయ్యాయని తహసీల్దార్ సుధాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు వివరాలను గురువారం వెల్లడించారు. కాకర్లపల్లి గ్రామానికి 25 ఇండ్లు మంజూరు అయ్యాయనీ, వీటి కోసం నిరుపేదలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 6 వరకు గ్రామ సభ నిర్వహించి అర్హుల పేర్లను అందజేయాలని సూచించారు. అదే విధంగా రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన రెండో విడత గ్రామ సభలో భాగంగా శుక్రవారం మైదుపల్లి, గుమ్నూర, బిట్టుపల్లి, భట్టుపల్లి గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు, రైతులు అందుబాటులో ఉండాలని కోరారు.

అభివృద్ధిపనులకు తీర్మానం



సభ నిర్వహిస్తున్న నాయకులు

కమాన్‌పూర్: కమాన్‌పూర్ పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు సర్పంచ్ కొంతం సత్యనారాయణ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఇందులో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని తీర్మానించారు. అలాగే పారిశుధ్య నిర్వహణ, కూడల్ల వద్ద ఐమాస్ లైట్లు ఏర్పాటు, మూడు చోట్ల బోర్ మోటర్లు బిగించాలని తీర్మానం చేశారు. ఈ గ్రామ సభలో వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

కమాన్‌పూర్: మన ఊరు – మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగాంగా జూలపల్లిలో పర్యటించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పుట్టమధుకు గ్రామ టీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జూలపల్లిలో డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ, 1.40 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇక్కడ టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆడెపు రమేశ్, సింగిల్‌విండో డైరెక్టర్ మారబోయిన ముత్యాలు యాదవ్, రైతు సమన్వయ సమితి గ్రామ కన్వీనర్ జంగిలి కుమార్, నాయకులు ఎండీ తాజ్, మందల రాజిరెడ్డి, ఎలబోయిన రాంమూర్తిజంగిలి కుమార్ ఉన్నారు.



మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

త్రీఆర్స్ అమలుపై పరిశీలన



వివరాలు తెలుసుకుంటున్న మానిటరింగ్ అధికారి

కమాన్‌పూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కనీస సామర్థ్యాలు (చదవడం, రాయడం, చతుర్విద ప్రక్రియ) పెంపొందించేందుకు ప్రభుత్వం త్రీఆర్స్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా 60 రోజుల పాటు విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించారు. అభ్యసన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా (ఎల్ఈపీ) విద్యార్థుల్లో సామర్థ్యాలను తెలుసుకునేందుకు స్టేట్ మానిటరింగ్ సభ్యులు దివాకర్ మండలంలోని కమాన్‌పూర్ ఉన్నత పాఠశాల, రాజాపూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రగతి, సీసీఈ పద్ధతి అమలు, రికార్డులు పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు చెప్పే విధానాన్ని పరిశీలించారు. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు సంతృప్తికరంగా ఉన్నాయని, విద్యాశాఖ విద్యార్థుల పుస్తకాల బరువుల విషయంలో మార్గదర్శకాలను విడుదల చేసిందని వాటిని పాటించేలా చూడాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు త్రీఆర్స్ నిర్వహించినతీరును, వారు తయారు చేసిన ప్రణాళికను పరిశీలించారు. పాఠశాలలో పరిశీలించిన అంశాలను నివేదిక రూపంలో పొందుపరిచి ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు.

ఒకరిపై కేసు

ముత్తారం: అడవిశ్రీరాంపూర్ పంచాయతీ పరిధిలోని అమ్రాబాద్ గ్రామానికి చెందిన పోలం ఎల్లయ్యపై దాడి చేసిన బిస్కులు సంతోష్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ మస్తాన్ తెలిపారు. గురువారం ఎస్ఐ విలేకర్లతో మాట్లాడుతూ.. కొన్ని రోజులుగా ఎల్లయ్యకు, సంతోష్‌కు పైపులైన్ విషయంలో గొడవ జరుగుతున్నదనీ, బుధవారం పైపులైన్ విషయంపై గొడవ జరుగుగా సంతోష్ ఎల్లయ్యపై దాడి చేశాడనిచెప్పారు. కాగా ఎల్లయ్య ఫిర్యాదు మేరకు గ్రామంలో విచారణ చేసి సంతోష్‌పై కేసు నమోదు చేసి గురువారం కోర్టులో హాజరు పరిచినట్లు వివరించారు.


భజన సప్తాహ మహోత్సవం

రామగిరి: సుందిళ్ల గ్రామంలోని లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో భజన సప్తాహ మహోత్సవ వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 11 వరకు ఈ వేడుకలను నిర్వహించనున్నారు. మొదటి రోజు ఉదయం 5 గంటల నుంచి స్వామి వారికి అభిషేకం, అర్చన, సంకల్పం, నవగ్రహారాధన, కలశ స్థాపనం, భజన సప్తాహ ప్రారభించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

తప్పులుంటే సరిచేస్తాం: తహసీల్దార్

ముత్తారం: భూరికార్డుల ప్రక్షాళనలో తప్పులు జరిగితే గ్రామ సభల్లో సరిచేస్తామని తహసీల్దార్ పుష్పలత పేర్కొన్నారు. ఈ మేరకు మచ్చుపేట, లక్కారం, శాత్‌రాజ్‌పల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన భూరికార్డుల ప్రక్షాళన గ్రామ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. భూ రికార్డుల ప్రక్షాళనలలో చిన్న చిన్న తప్పులు జరిగితే సరిచేయడానికి ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహిస్తుందని చెప్పారు. తప్పులుంటే తమ దృష్టికి తీసుకువస్తే సవరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ మురళీకృష్ట, ఆర్ఐ పోశం, వీఆర్ఓలు షరీఫ్, వెంకటరమణ, శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

రామగిరి : రత్నాపూర్ గ్రామంలో గురువారం రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. భూరికార్డుల ప్రక్షాళనలో భాగంగా నిర్వహించిన సభలో సమగ్రంగా రూపొందించిన ఆ గ్రామ పరిధిలోగల భూముల వివరాలపై అక్కడి ప్రజలకు చదివి వినిపించారు. ఏమైనా తప్పులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ గ్రామ సభలో డీటీ కర్మిల్ల రమేశ్, రికార్డు ఆసిస్టెంట్ మానస, గ్రామ సర్పంచ్ బొగె లింగయ్య, ఎంపీటీసీ సభ్యురాలు పల్లె ప్రతిమ, వీఆర్వో శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ముత్తారం: దరఖాస్తులు తీసుకుంటున్న అధికారులు

'దీక్షను విజయవంతం చేయాలి'

ముత్తారం: ఈ నెల 7న గజ్వేల్‌లో నిర్వహిస్తున్న అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని సీపీఎస్ జిల్లా అధ్యక్షులు లింగం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని దర్యాపూర్ ఆదర్శ పాఠశాలలో గురువారం ధర్మదీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇక్క డ కార్యదర్శి లక్ష్మీనారాయణ, రాజు, శ్రీనివాస్, రాజ్యలక్ష్మీ, నీలిమ, గొవింద్, రాజ్‌కుమార్, సక్రు, తదితరులున్నారు.

దరఖాస్తుల స్వీకరణ

మంథని రూరల్: పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించనున్న సామూహిక వివాహల కోసం మల్లెపల్లి, గంగాపురి, సూరయ్యపల్లి గ్రామాలకు చెందిన పలువురి వద్ద నుంచి టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొండ శంకర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ మేరకు గురువారం పొనగంటి రజిత, దుస్స సదయ్య, అప్పాల ఆకాంక్ష వద్ద నుంచి వివాహ దరఖాస్తులను స్వీకరించారు. నాయకులు ఎరుకల రవి,శ్రీపతి బానయ్య, బడికెల శ్రీనివాస్, బాలరాజు, రాదండి శంకర్, మాచిడి శ్రీనివాస్, ఆర్ల బాపు, కిష్టస్వామి, పోచమల్లు, గడిపెల్లి వనిత, శ్రీనివాస్, జాబు తిరుపతి, బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, ఆతుకూరి నర్సయ్య, లక్కాకుల రాజయ్య, తదితరులున్నారు.



దరఖాస్తులను స్వీకరిస్తున్న కొండ శంకర్



మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల

ఉన్నత విద్యకు ఇదే ప్రోత్సాహం

- ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులకు సర్కారు తీపికబురు
- నీట్, జేఈఈలో ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయం
- ప్రైవేటుకు దీటుగా నిలవాలని ఆదేశాలు
- వంద మందికి అవకాశం
- ఉమ్మడి జిల్లా కేంద్రంలో శిక్షణ కేంద్రం
- రెండు నెలల పాటు తర్ఫీదు
- మార్చి 19నుంచి తరగతులు



మంథని, నమస్తే తెలంగాణ: కళాశాల విద్య బలోపేతమే లక్ష్యంగా ముందుకుసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్మీడియెట్ విద్యార్థుల కోసం మరో నిర్ణయం తీసుకుంది. ప్రైవేటుకు దీటుగా పోటీ పరీక్షల్లో రాణించేందుకు నీట్, జేఈఈల్లో శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత చదువుల కోసం పోటీపరీక్షలు రాయడం తప్పనిసరిగా మారింది. నేటి పోటీ ప్రపంచంలో అందులో ఉత్తీర్ణత కావడం కష్టమే. ఆర్థికంగా ఉన్న వారి పిల్లలు కార్పొరేట్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ చదువుతుంటారు. విద్యా సంవత్సరం ఆరంభం నుంచే ఇంటర్మీడియెట్ తర్వాత ఉన్నత చదువులకు సంబంధించిన ప్రవేశ పరీక్షలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. దీంతో ఆయా కళాశాలల విద్యార్థులే ఎక్కువ శాతం నీట్, జేఈఈ తదితరాల్లో సీట్లు సాధించగలుగుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు ఉచితం గా శిక్షణ ఇచ్చి మెరికల్లా తయారు చేసేందుకు ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుంది. ఎంపీసీ, బైపీసీ చదివే విద్యార్థులకు నీట్ జేఈఈ ఉచిత శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించింది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో శిక్షణ..

ఇంటర్ విద్యార్థులకు గొప్ప భవిష్యత్ ఇవ్వాలని సంకల్పించిన ప్రభుత్వం రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి 50 మంది బాలురు, మరో 50 మంది బాలికలు మొత్తంగా 1000 మందికి తొలి విడత శిక్షణ ఇవ్వాలని నిర్ణయం జరిగింది. ఈ మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఎనిమిది బాలికల జూనియర్ కళాశాలలు, 50 జూనియర్ కళాశాలలు ఉండగా, 100 మందిని ఎంపిక చేయనున్నారు. వారందరికీ కరీంనగర్ జిల్లా కేంద్రంలో శిక్షణ ఇచ్చేందుకు ఇంటర్ విద్య ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

మార్చి 19నుంచి తరగతులు ప్రారంభం..

ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ప్రభుత్వ ఇంటర్ కళాశాలల విద్యార్థులకు శిక్షణ తరగతులు మార్చి 19నుంచి ప్రారంభం కానున్నాయి. ఆ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయాన్ని కల్పిస్తారు. తరగతుల్లో ఉచితంగా బోధించేందుకు ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రిన్సిపాళ్లు, అధ్యాపక సంఘాల నాయకులు స్వచ్ఛందంగా ముందుకు రావడం విశేషం. రెండు నెలల పాటు జరిగే ఈ శిక్షణకు జిల్లాలో ఆసక్తి ఉన్న విద్యార్థుల జాబితా పంపాలని ఇంటర్మీడియెట్ విద్యాశాఖ కమిషనర్ అశోక్ ఉత్తర్వులు జారీ చేయగా, ఇప్పటికే రంగంలోకి దిగిన ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు జాబితా రూపొందించే పనిలో పడ్డారు.

తొలి విడత 100మందికి..


ఇంటర్మీడియెట్ విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం పదో తరగతిలో సాధించిన జీపీఏ ఆధారం గా మెరిట్ విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. ఒక్కో ఉమ్మడి జిల్లా నుంచి 100 మందికి అవకాశం కల్పించాలని నిర్ణయించడంతో తొలి విడతలో 50 మం ది బాలికలు, 50 మంది బా లురకు ప్రాధాన్యం ఇస్తారు. ఇప్పటి వరకు జిల్లాల్లో ఉన్నతంగా చదువుతున్న మెరిట్ విద్యార్థులపై వల వేసి తమ కాలేజీలకు గొప్ప పేరు తెచ్చుకొంటున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు ఈ నిర్ణయంతో కాస్త అడ్డుకట్ట పడినట్లే అని చెప్పుకోవచ్చు.

ఇదో గొప్ప అవకాశం



నీట్, జేఈఈలో చక్కని ప్రతిభను చాటేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఇదో గొప్ప అవకాశం. మెరిట్ విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలి. రాబోయే రోజుల్లో అన్ని ప్రభుత్వ కళాశాల విద్యార్థులందరికీ ఇలాంటి శిక్షణ ఇస్తామని ఇటీవలె విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి వెల్లడించడం శుభపరిణామం. ఇంటర్ విద్యకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నది.

-జిల్లా ఇంటర్ విద్యాధికారి బీనారాణి



- మనిషి జీవితంలో వెలకట్టలేనిది బాల్యం
- సేచ్ఛగా ఎదిగేలా బాటలు వేద్దాం
- హింస, లైంగిక వేధింపుల నుంచి రక్షిద్దాం
- పిల్లల రక్షణ చట్టం (పోక్సో) పై చైతన్యం చేద్దాం
- సమాజంలో మార్పు తీసుకొద్దాం

బాల్యానికి భరోసానిద్దాం..

పాపం బాలలు! అభం శుభం తెలియని చిన్నారులు. నోరెత్తలేరు. ఎదురుతిరగలేరు. జరిగిన అన్యాయాన్ని ఎవరికీ చెప్పకోలేరు. ఈ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మృగాళ్లు రెచ్చిపోతున్నారు. మంచితనం ముసుగులో వేధిస్తున్నారు. హింస, లైంగిక దాడులకు తెగబడుతున్నారు. ఇలా దగా పడిన పిల్లలంతా అభద్రతాభావంతో, కలత చెందిన మనస్తత్వంతో ఎదుగుతారు. సమాజంపై ఏహ్యాభావం పెంచుకొని భవిష్యత్‌లో సమాజవ్యతిరేకులుగా మారుతారు. ఇలాంటి వారే ఉన్మాదులుగా, శాడిస్టులుగా, తీవ్రవాదులుగా మారే ప్రమాదమున్నది. అందుకే మనిషి జీవితంలో విలువైన బాల్యానికి భరోసా ఇవ్వాల్సిన అవసమున్నది. పిల్లల రక్షణ చట్టం పోక్సోపై అందరిలో చైతన్యం తేవాల్సి ఉన్నది.

- జగిత్యాల, నమస్తే తెలంగాణ





ఇటీవల ఓ యువకుడు ఆరేళ్ల చిన్నారిని చాక్లెట్ ఇస్తానని నమ్మించి నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టి లైంగికదాడి చేసిన ఘటన రాష్ట్రమంతటినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దారుణం పిల్లల సంరక్షణను ప్రశ్నార్థకం చేసింది. పిల్లల శరీర భాగాలతో వికృత చేష్టలకు పాల్పడే చీడ పురుగులు సమాజంలో కోకొల్లలుగా ఉన్నారు. అలాంటి వారి వేధింపులు, దాడులకు బలైన పిల్లలు అభద్రతాభావంలో పెరుగుతారు. సమాజంపైనే అసహ్యం పెంచుకొని, ఒంటరితనాన్ని అలవాటు చేసుకొని క్రమంగా శాడిస్టులుగా, తీవ్రవాదులుగా, ఉన్మాదులుగా మారుతుంటారు. అందుకే పెద్దలు కళ్లుతెరవాలని న్యాయనిపుణులు సూచిస్తున్నారు. పిల్లల రక్షణ చట్టం పోక్సోపై అందరిలో చైతన్యం రావాలని పేర్కొంటున్నారు.

బాలల హక్కులు..

బాలలు కూడా మనుషులే, మానవహక్కులన్నీ వారికీ వర్తిస్తాయి. పిల్లలను జాతీయ సంపదగా పరిగణించాలి. ప్రతి బిడ్డా గౌరవంగా సామరస్య వాతావరణంలో పెరగాలి. బాల్యాన్ని సంరక్షించాలనే సంకల్పంతో బాలలకు కొన్ని హక్కులు కల్పించారు.

1 ప్రొవిజన్(పొందేహక్కు) : బాలలు తమకు సముచిత జీవనస్థాయి ఆరోగ్య, రక్షణ, విద్యా సేవలు పొందే హక్కు.

2 ప్రొటెక్షన్(రక్షణ హక్కు) : వేధింపులు, నిర్లక్ష్యం, దోపిడీ, వివక్ష నుంచి రక్షణ పొందే హక్కు.

3 పార్టిసిపేషన్(పాల్గొనే హక్కు) : పిల్లలు సమాజ కార్యక్రమాల్లో పాల్గొనే హక్కు.

హక్కులపై మొదటి అంతర్జాతీయ ఒప్పందం..

ఐక్య రాజ్యసమితి 1989లో బాలల హక్కులపై చట్టబద్ధమైన అంతర్జాతీయ ఒప్పందం 'కన్వెన్షన్ ఆఫ్ ద రైట్స్ ఆఫ్ ద చైల్డ్' తీసుకు వచ్చారు. ఇందులో బాలలకు పౌర, సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ హక్కుల లాంటి మానవ హక్కులను అన్నింటినీ చేర్చారు. వీటి అమలును 'కమిటీ ఆన్ ద రైట్స్ ఆఫ్ ద చైల్డ్' పర్యవేక్షిస్తుంది. ఈ ఒప్పందం ప్రధానంగా నాలుగు అంశాలపై ఆధారపడి ఉంటుంది. అవి వివక్ష చూపకపోవడం, బాలల ప్రయోజనాన్ని కాపాడడం, జీవనం, అభివృద్ధి హక్కులు. బాలలపై ప్రభావం చూపే నిర్ణయాలకు సంబంధించి బాలల (వారి వయస్సు, పరిణతిని బట్టి) ఉద్దేశాలను పరిగణలోకి తీసుకోవడం వంటి హక్కులు ఉన్నాయి. బాలల హక్కులపై మొదటి అంతర్జాతీయ ఒప్పందం 'UNCRC'ని ప్రపంచ దేశాలన్నీ పాటిస్తున్నాయి. ఈ ఒప్పందంలో 54 ఆర్టికల్స్, రెండు ఐచ్ఛిక నియమావళులు చేర్చారు. ఈ హక్కులను కింది నాలుగు అంశాల్లో వివరించారు

జీవించే హక్కు : పిల్లలకు ఉండే జీవించే హక్కు కిందకు కనీస అవసరాలైన పోషణ, తల దాచుకోవడానికి గూడు, కనీస జీవనమివ్వడంతో పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండాలి.

అభివృద్ధి హక్కు : పిల్లలు విద్య, ఆటలు, విరామం, సాంస్కృతిక కార్యక్రమాలు, సమాచారం తెలుసుకునే హక్కులు, స్వేచ్ఛగా ఆలోచించే హక్కు, అభీష్టానికి అనుగుణంగా నడుచుకునే హక్కు, మత స్వేచ్ఛను ఈ హక్కు కల్పిస్తుంది.

రక్షణ హక్కు : పిల్లలను అన్ని రకాల దుర్వినియోగాలు, నిర్లక్ష్యం, దోపిడీల నుంచి రక్షణ కల్పిస్తుంది. శరణార్థులుగా వచ్చిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ. నేర విచారణ వ్యవస్థలో పిల్లలకు రక్షణ, ఉద్యోగాల్లో పిల్లలకు భద్రత, దోపిడీ, వేధింపులకు గురైన బాలలకు రక్షణ, పునరావాస కల్పన ఈ హక్కు ద్వారా వస్తాయి.

పాల్గొనే హక్కు : పిల్లలు తమ సొంత జీవితాలను ప్రభావితం చేసే అంశాలపై భావాలను, ఉద్దేశాలను వ్యక్తీకరించే స్వేచ్ఛను, సంఘాలలో చేరేందుకు, శాంతియుతంగా సమావేశం అయ్యేందుకు ఈ హక్కు తోడ్పడుతుంది. ప్రభుత్వాలు తమ గోడు పట్టించుకోనప్పుడు యూఎన్‌సీఆర్‌సీ (యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ది రైట్స్ ఆఫ్ ది చైల్డ్) సహాయం చేస్తుంది.

పీఓఎస్‌సీఓ (పోక్సో)

లైంగిక నేరాల నుంచి పిల్లలను రక్షించే చట్టం పోక్సో (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్ ఆక్ట్)ను 2012లో ప్రభుత్వం రూపొందించింది. ఈ చట్టం దేశమంతటికీ వర్తిస్తుంది. 18సంవత్సరాలలోపు కలిగిన బాలురు/బాలికలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ చట్టం 2012, నవంబర్ 14 నుంచి అమల్లోకి వచ్చింది.

బాలలు/బాలురకు అనుకూల విధానాలు

- లైంగికదాడి బాధిత బాలుడు/బాలికను ఒకసారి మాత్రమే స్నేహపూరిత వాతావరణంలో ప్రశ్నించాలి.
- రాత్రి సమయాల్లో బాలలను పోలీస్ స్టేషన్లో నిర్బంధించరాదు.
- బాలుడు/బాలిక తన నోటితో చెప్పిన దాన్ని వాంగ్మూలంగా నమోదు చేయాలి.
- విచారణ సమయంలో బాలలకు తరచూ విరామ సమయం ఇవ్వాలి.
- విచారణ నిమిత్తం బాలుడు/బాలికను పదేపదే పిలువరాదు.
- పిల్లలకు తెలియని తనం, అమాయకత్వాలను దృష్టిలో పెట్టుకొని నేరాలకు సంబంధించి రుజువు చేసుకునే భారం నిందితుడిపైనే ఉంచింది.
- ప్రత్యేక కోర్టు అనుమతి లేకుండా బాధిత బాలుడు/బాలిక పేరు, గుర్తింపులను పత్రికలు వెల్లడించడం నిషేధం.
- చట్ట అవగాహనకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలి.

పాఠశాల... పోక్సో చట్టం

పిల్లలు విద్యాభ్యాసన కాలంలో భద్రమైన రక్షిత వాతావరణంలో ఉండడం అనేది చాలాకీలకం. పిల్లలు తమ వ్యక్తిత్వం రూపుదిద్దుకునే మొదటి 12 సంవత్సరాలు పాఠశాలలోనే గడుపుతారు. పిల్లల జీవితంలో ఇల్లు తర్వాత మమేకమైపోయేది వారి పాఠశాల మాత్రమే.

పోక్సో చట్టం.. విద్యా నిపుణులు

పిల్లల కౌమార దశలో ఉన్న రోజుల్లో ఎక్కువ కాలం పాఠశాలలోనే గడుపుతారు. ఇతరుల కంటే విద్యా నిపుణుల (ఉపాధ్యాయులతో కలిపి)కే పిల్లలతో కలిసి గడిపే సమయం ఎక్కువ ఉంటుంది. పిల్లలతో సన్నిహిత, స్థిర సంబంధాలను కలిగి ఉండడం, పిల్లలకు సలహా, సహకారాలు అందించగల ప్రత్యేక అవకాశం పాఠశాల సిబ్బందికే ఉంటుంది. పిల్లల్లో ఆత్మవిశ్వాసం రూపుదిద్దుకునే ప్రదేశం పాఠశాల మాత్రమే. లైంగిక దాడికి గురైన పిల్లల్లో జరిగే అంతర్గత సంఘర్షణ వారి శకి సామర్థ్యాలపై ప్రభావం చూపి అభ్యసన స్థాయిని తగ్గిస్తుంది.

ప్రవర్తనలో మార్పు.. విద్యా నిపుణులు..

లైంగిక వేధింపులకు గురైన పిల్లల్లో మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం, లైంగిక వేధింపులు, దాడి, ప్రయత్నం, ప్రేరేపణ జరిగినప్పుడు, జరుగుతున్నప్పుడు అనుమానం కలిగిన ఏ వ్యక్తి అయినా తప్పని సరిగా ఫిర్యాదు చేయాలి. పిల్లల విషయంలో తప్పని సరి కాదు. నేరం గురించి తెలిసినా ఫిర్యాదు చేయకుంటే ఆరు నెలల వరకు శిక్ష లేదా జరిమానా లేదా రెండు విధించే అవకాశముంది. కేసు గురించి స్పెషల్ జువైనెల్ పోలీస్ యూనిట్ లేదా స్థానిక పోలీసులకు ఉచితంగా ఫిర్యాదు చేయవచ్చు. టోల్ ఫ్రీ నం.1098లో సంప్రదించవచ్చు. పిల్లల హక్కుల రక్షణ, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం (పోక్సో) అమలుపై ప్రజల్లో చైతన్యం కలిగించే దిశగా రాష్ట్ర పోలీస్ శాఖ అన్ని శాఖల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు అవగాహన సదస్సులను నిర్వహించింది. పాఠశాలలో విద్యార్థుల భద్రతకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ మార్గదర్శకాలు జారీ చేశారు.


చిన్నారులను గమనిస్తూ ఉండాలి..



హింసకు, లైంగిక దాడికి గురైన పిల్లలు స్వీయ గౌరవాన్ని పెంపొందించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. వ్యతిరేక భావనలు, కుంగుబాటుకు గురవుతారు. పాఠశాలలో పిల్లల ప్రవర్తన ఆక్షేపణీయంగా భరించరాని కష్టంగా ఉన్నా వారికి వీలైనంత మద్దతు అందించాలి. స్కూల్ నుంచి సస్పెండ్ చేయడం లేదా, పంపించివేయడం చేస్తే పిల్లలు డిప్రెషన్‌కు గురయ్యే ప్రమాదముంది. సామాజిక చైతన్యానికి అందరమూ చేయిచేయి కలపాల్సిన అవసరముంది. బాలలపై లైంగిక వేధింపులు, నేరాలను తరిమికొట్టేందుకు 'జాగో బదలో, బోలో' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.

-డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి, సైకాలజిస్టు, ఫ్యామిలీ కౌన్సెలర్ రిసోర్స్ పర్సన్

పోక్సో ఇన్‌బాక్స్





అంబేద్కర్ స్టేడియం ఆవరణలోని స్విమ్మింగ్ పూల్‌లో సాధన చేస్తున్న సాయి

స్విమ్మింగ్.. రెజ్లింగ్‌లో కింగ్

- ఎన్‌సీసీ కేడెట్‌గా, డ్యాన్సర్‌గా సత్తా
- విభిన్న రంగాల్లో రాణిస్తున్న సాయితరుణ్
- జాతీయస్థాయిలో పతకాల పంట
- కన్నారం కుర్రాడికి పలువురి ప్రశంస

ఒక్క అంశంలో కాదు.. ఆ కుర్రాడు స్విమ్మింగ్.. రెజ్లింగ్.. ఎన్‌సీసీ.. డ్యాన్స్.. ఇలా నాలుగింట్లో విశేష ప్రతిభ చూపుతూ పలువురి మన్ననలు పొందుతున్నాడు కరీంనగర్‌లోని భగత్‌నగర్‌కు చెందిన తన్నీరు సాయితరుణ్. అంతే కాకుండా జాతీయస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకువస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

-కరీంనగర్ స్పోర్ట్స్



గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న సాయితరుణ్



రెజ్లింగ్‌లో ..

కరీంనగర్ భగత్‌నగర్‌కు చెందిన తన్నీరు సాయితరుణ్ అంతర్గతంగా సహజ ప్రతిభ వెరసి నైపుణ్యం ఉన్న ఆటగాడిగా ఎదిగాడు . బాల్యం నుంచి ఆటలపై ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు లావణ్యలత, మాధవరావు స్టేడియం సమీపాన ఇంట్లో అద్దెకుంటున్నారు. వీరి ఉత్సాహానికి స్విమ్మింగ్ కోచ్ రాజవీరు, సంపత్ ప్రోత్సాహం తోడవడంతో స్వల్ప వ్యవధిలో స్విమ్మింగ్‌లో అనూహ్య ప్రతిభ చూపుతున్నాడు. సాయికిరణ్ ఇప్పటివరకు 15 రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని, 5 స్వర్ణాలు, 9 రజత, 12 కాంస్య పతకాలను కైవసం చేసుకున్నాడు. స్విమ్మింగ్‌లో 50 మీటర్ల ఫ్రీ స్టయిల్, బటర్‌ఫ్లై విభాగంలో రాణిస్తూ పలుసార్లు జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణకు ప్రాతినిథ్యం వహించాడు. 2015లో కోల్‌కతా, 2016 రాజ్‌కోట్(గుజరాత్)లో జరిగిన స్కూల్ నేషనల్స్‌లో పాల్గొన్నాడు. 2015లో కేరళలో జరిగిన దక్షిణ భారత పోటీలు 2016లో బెంగుళూర్‌లో జరిగిన జూనియర్ నేషనల్స్‌లో రాష్ట్రానికి ప్రాతినిథ్యం వహించాడు. ఈ నెల 26 నుంచి ఢిల్లీలో జరుగుతున్న స్కూల్ నేషనల్స్ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొంటున్నాడు.

రెజ్లింగ్‌లో హవా..

ఓ వైపు స్విమ్మింగ్‌లో అద్వితీయంగా రాణిస్తూనే రెజ్లింగ్‌పై ఉన్న ఆసక్తితో కోచ్ అశోక్‌వద్ద శిక్షణ పొందాడు సాయి తరుణ్. కఠినమైన గ్రీకో రోమన్‌లో జిల్లా స్థాయిలో స్వర్ణం సాధించాడు. ఈ నెల 10 నుంచి 12 వరకు కామారెడ్డి జిల్లాలో జరిగిన అంతర్ జిల్లా రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని, పసిడి పతకం సొంతం చేసుకున్నాడు. అలాగే, ఇటీవల మహారాష్ట్రలోని ధూలే జరిగిన జాతీయ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొన్నప్పటికీ తృటిలో పతక అవకాశాలను చేజార్చుకున్నాడు.

ఎన్‌సీసీలో చురుగ్గా..

కేవలం క్రీడల్లోనేగాక దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచే ఎన్‌సీసీలో 8వ తరగతి నుంచి శిక్షణ పొందుతున్నాడు. నృత్యంపై ఉన్న అభిరుచితో స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పలు ప్రదర్శనలు చేసి మంత్రి ఈటల రాజేందర్, కలెక్టర్ సర్ఫరాజ్‌అహ్మద్ నుంచి ప్రశంసలు అందుకున్నాడు. నాలుగు అంశాల్లో సత్తాచాటుతూ భవిష్యత్ ఆశాకిరణంలా ఎదుగుతున్న సాయితరుణ్‌ను ప్రముఖులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

నేవీలో స్థిరపడతా...



ప్రస్తుతం ఎస్సార్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న. నాలుగు అంశాల్లో సత్తా చాటడం ఆనందంగా ఉంది. నిత్యం శ్రమించి అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తా. క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదిగి, నేవీలో ఉద్యోగిగా పనిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా.

-సాయితరుణ్



మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల

ఉన్నత విద్యకు ఇదే ప్రోత్సాహం

- ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులకు సర్కారు తీపికబురు
- నీట్, జేఈఈలో ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయం
- ప్రైవేటుకు దీటుగా నిలవాలని ఆదేశాలు
- వందమందికి అవకాశం
- ఉమ్మడి జిల్లా కేంద్రంలో శిక్షణ కేంద్రం
- రెండు నెలల పాటు తర్ఫీదు
- మార్చి 19నుంచి తరగతులు



మంథని, నమస్తే తెలంగాణ: కళాశాల విద్య బలోపేతమే లక్ష్యంగా ముందుకుసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్మీడియెట్ విద్యార్థుల కోసం మరో నిర్ణయం తీసుకుంది. ప్రైవేటుకు దీటుగా పోటీ పరీక్షల్లో రాణించేందుకు నీట్, జేఈఈల్లో శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత చదువుల కోసం పోటీపరీక్షలు రాయడం తప్పనిసరిగా మారింది. నేటి పోటీ ప్రపంచంలో అందులో ఉత్తీర్ణత కావడం కష్టమే. ఆర్థికంగా ఉన్న వారి పిల్లలు కార్పొరేట్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ చదువుతుంటారు. విద్యా సంవత్సరం ఆరంభం నుంచే ఇంటర్మీడియెట్ తర్వాత ఉన్నత చదువులకు సంబంధించిన ప్రవేశ పరీక్షలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. దీంతో ఆయా కళాశాల విద్యార్థులే ఎక్కువ శాతం నీట్, జేఈఈ తదితరాల్లో సీట్లు సాధించగలుగుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు ఉచితం గా శిక్షణ ఇచ్చి మెరికల్లా తయారు చేసేందుకు ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుంది. ఎంపీసీ, బైపీసీ చదివే విద్యార్థులకు నీట్ జేఈఈ ఉచిత శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించింది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో శిక్షణ..

ఇంటర్ విద్యార్థులకు గొప్ప భవిష్యత్ ఇవ్వాలని సంకల్పించిన ప్రభుత్వం రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి 50 మంది బాలురు, మరో 50 మంది బాలికలు మొత్తంగా 1000 మందికి తొలి విడత శిక్షణ ఇవ్వాలని నిర్ణయం జరిగింది. ఈ మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఎనిమిది బాలికల జూనియర్ కళాశాలలు, 50 జూనియర్ కళాశాలలు ఉండగా, 100 మందిని ఎంపిక చేయనున్నారు. వారందరికీ కరీంనగర్ జిల్లా కేంద్రంలో శిక్షణ ఇచ్చేందుకు ఇంటర్ విద్య ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

మార్చి 19నుంచి తరగతులు ప్రారంభం..

ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ప్రభుత్వ ఇంటర్ కళాశాలల విద్యార్థులకు శిక్షణ తరగతులు మార్చి 19నుంచి ప్రారంభం కానున్నాయి. ఆ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయాన్ని కల్పిస్తారు. తరగతుల్లో ఉచితంగా బోధించేందుకు ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రిన్సిపాళ్లు, అధ్యాపక సంఘాల నాయకులు స్వచ్ఛందంగా ముందుకు రావడం విశేషం. రెండు నెలల పాటు జరిగే ఈ శిక్షణకు జిల్లాలో ఆసక్తి ఉన్న విద్యార్థుల జాబితా పంపాలని ఇంటర్మీడియెట్ విద్యాశాఖ కమిషనర్ అశోక్ ఉత్తర్వులు జారీ చేయగా, ఇప్పటికే రంగంలోకి దిగిన ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు జాబితా రూపొందించే పనిలో పడ్డారు.

తొలి విడత 100మందికి..


ఇంటర్మీడియెట్ విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం పదో తరగతిలో సాధించిన జీపీఏ ఆధారం గా మెరిట్ విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. ఒక్కో ఉమ్మడి జిల్లా నుంచి 100 మందికి అవకాశం కల్పించాలని నిర్ణయించడంతో తొలి విడతలో 50 మంది బాలికలు, 50 మంది బాలురకు ప్రాధాన్యం ఇస్తారు. ఇప్పటి వరకు జిల్లాల్లో ఉన్నతంగా చదువుతున్న మెరిట్ విద్యార్థులపై వల వేసి తమ కాలేజీలకు గొప్ప పేరు తెచ్చుకొంటున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు ఈ నిర్ణయంతో కాస్త అడ్డుకట్ట పడినట్లే అని చెప్పుకోవచ్చు.

ఇదో గొప్ప అవకాశం



నీట్, జేఈఈలో చక్కని ప్రతిభను చాటేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఇదో గొప్ప అవకాశం. మెరిట్ విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలి. రాబోయే రోజుల్లో అన్ని ప్రభుత్వ కళాశాల విద్యార్థులందరికీ ఇలాంటి శిక్షణ ఇస్తామని ఇటీవలె విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి వెల్లడించడం శుభపరిణామం. ఇంటర్ విద్యకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నది.

-జిల్లా ఇంటర్ విద్యాధికారి బీనారాణి



- మనిషి జీవితంలో వెలకట్టలేనిది బాల్యం
- సేచ్ఛగా ఎదిగేలా బాటలు వేద్దాం
- హింస, లైంగిక వేధింపుల నుంచి రక్షిద్దాం
- పిల్లల రక్షణ చట్టం (పోక్సో) పై చైతన్యం చేద్దాం
- సమాజంలో మార్పు తీసుకొద్దాం

పాపం బాలలు! అభం శుభం తెలియని చిన్నారులు. నోరెత్తలేరు. ఎదురుతిరగలేరు. జరిగిన అన్యాయాన్ని ఎవరికీ చెప్పకోలేరు. ఈ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మృగాళ్లు రెచ్చిపోతున్నారు. మంచితనం ముసుగులో వేధిస్తున్నారు. హింస, లైంగిక దాడులకు తెగబడుతున్నారు. ఇలా దగా పడిన పిల్లలంతా అభద్రతాభావంతో, కలత చెందిన మనస్తత్వంతో ఎదుగుతారు. సమాజంపై ఏహ్యభావం పెంచుకొని భవిష్యత్‌లో సమాజవ్యతిరేకులుగా మారుతారు. ఇలాంటి వారే ఉన్మాదులుగా, శాడిస్టులుగా, తీవ్రవాదులుగా మారే ప్రమాదమున్నది. అందుకే మనిషి జీవితంలో విలువైన బాల్యానికి భరోసా ఇవ్వాల్సిన అవసమున్నది. పిల్లల రక్షణ చట్టం పోక్సోపై అందరిలో చైతన్యం తేవాల్సి ఉన్నది.

- జగిత్యాల, నమస్తే తెలంగాణ

బాల్యానికి భరోసానిద్దాం..





ఇటీవల ఓ యువకుడు ఆరేళ్ల చిన్నారిని చాక్లెట్ ఇస్తానని నమ్మించి నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టి లైంగికదాడి చేసిన ఘటన రాష్ట్రమంతటినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దారుణం పిల్లల సంరక్షణను ప్రశ్నార్థకం చేసింది. పిల్లల శరీర భాగాలతో వికృత చేష్టలకు పాల్పడే చీడ పురుగులు సమాజంలో కోకొల్లలుగా ఉన్నారు. అలాంటి వారి వేధింపులు, దాడులకు బలైన పిల్లలు అభద్రతాభావంలో పెరుగుతారు. సమాజంపైనే అసహ్యం పెంచుకొని, ఒంటరితనాన్ని అలవాటు చేసుకొని క్రమంగా శాడిస్టులుగా, తీవ్రవాదులుగా, ఉన్మాదులుగా మారుతుంటారు. అందుకే పెద్దలు కళ్లుతెరవాలని న్యాయనిపుణులు సూచిస్తున్నారు. పిల్లల రక్షణ చట్టం పోక్సోపై అందరిలో చైతన్యం రావాలని పేర్కొంటున్నారు.

బాలల హక్కులు..

బాలలు కూడా మనుషులే, మానవహక్కులన్నీ వారికీ వర్తిస్తాయి. పిల్లలను జాతీయ సంపదగా పరిగణించాలి. ప్రతి బిడ్డా గౌరవంగా సామరస్య వాతావరణంలో పెరగాలి. బాల్యాన్ని సంరక్షించాలనే సంకల్పంతో బాలలకు కొన్ని హక్కులు కల్పించారు.

1 ప్రొవిజన్(పొందేహక్కు) : బాలలు తమకు సముచిత జీవనస్థాయి ఆరోగ్య, రక్షణ, విద్యా సేవలు పొందే హక్కు.

2 ప్రొటెక్షన్(రక్షణ హక్కు) : వేధింపులు, నిర్లక్ష్యం, దోపిడీ, వివక్ష నుంచి రక్షణ పొందే హక్కు.

3 పార్టిసిపేషన్(పాల్గొనే హక్కు) : పిల్లలు సమాజ కార్యక్రమాల్లో పాల్గొనే హక్కు.

హక్కులపై మొదటి అంతర్జాతీయ ఒప్పందం..

ఐక్య రాజ్యసమితి 1989లో బాలల హక్కులపై చట్టబద్ధమైన అంతర్జాతీయ ఒప్పందం 'కన్వెన్షన్ ఆఫ్ ద రైట్స్ ఆఫ్ ద చైల్డ్' తీసుకు వచ్చారు. ఇందులో బాలలకు పౌర, సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ హక్కుల లాంటి మానవ హక్కులను అన్నింటినీ చేర్చారు. వీటి అమలును 'కమిటీ ఆన్ ద రైట్స్ ఆఫ్ ద చైల్డ్' పర్యవేక్షిస్తుంది. ఈ ఒప్పందం ప్రధానంగా నాలుగు అంశాలపై ఆధారపడి ఉంటుంది. అవి వివక్ష చూపకపోవడం, బాలల ప్రయోజనాన్ని కాపాడడం, జీవనం, అభివృద్ధి హక్కులు. బాలలపై ప్రభావం చూపే నిర్ణయాలకు సంబంధించి బాలల (వారి వయస్సు, పరిణతిని బట్టి) ఉద్దేశాలను పరిగణలోకి తీసుకోవడం వంటి హక్కులు ఉన్నాయి. బాలల హక్కులపై మొదటి అంతర్జాతీయ ఒప్పందం 'UNCRC'ని ప్రపంచ దేశాలన్నీ పాటిస్తున్నాయి. ఈ ఒప్పందంలో 54 ఆర్టికల్స్, రెండు ఐచ్ఛిక నియమావళులు చేర్చారు. ఈ హక్కులను కింది నాలుగు అంశాల్లో వివరించారు

జీవించే హక్కు : పిల్లలకు ఉండే జీవించే హక్కు కిందకు కనీస అవసరాలైన పోషణ, తల దాచుకోవడానికి గూడు, కనీస జీవనమివ్వడంతో పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండాలి.

అభివృద్ధి హక్కు : పిల్లలు విద్య, ఆటలు, విరామం, సాంస్కృతిక కార్యక్రమాలు, సమాచారం తెలుసుకునే హక్కులు, స్వేచ్ఛగా ఆలోచించే హక్కు, అభీష్టానికి అనుగుణంగా నడుచుకునే హక్కు, మత స్వేచ్ఛను ఈ హక్కు కల్పిస్తుంది.

రక్షణ హక్కు : పిల్లలను అన్ని రకాల దుర్వినియోగాలు, నిర్లక్ష్యం, దోపిడీల నుంచి రక్షణ కల్పిస్తుంది. శరణార్థులుగా వచ్చిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ. నేర విచారణ వ్యవస్థలో పిల్లలకు రక్షణ, ఉద్యోగాల్లో పిల్లలకు భద్రత, దోపిడీ, వేధింపులకు గురైన బాలలకు రక్షణ, పునరావాస కల్పన ఈ హక్కు ద్వారా వస్తాయి.

పాల్గొనే హక్కు : పిల్లలు తమ సొంత జీవితాలను ప్రభావితం చేసే అంశాలపై భావాలను, ఉద్దేశాలను వ్యక్తీకరించే స్వేచ్ఛను, సంఘాలలో చేరేందుకు, శాంతియుతంగా సమావేశం అయ్యేందుకు ఈ హక్కు తోడ్పడుతుంది. ప్రభుత్వాలు తమ గోడు పట్టించుకోనప్పుడు యూఎన్‌సీఆర్‌సీ (యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ది రైట్స్ ఆఫ్ ది చైల్డ్) సహాయం చేస్తుంది.

పీఓఎస్‌సీఓ (పోక్సో)

లైంగిక నేరాల నుంచి పిల్లలను రక్షించే చట్టం పోక్సో (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్ ఆక్ట్)ను 2012లో ప్రభుత్వం రూపొందించింది. ఈ చట్టం దేశమంతటికీ వర్తిస్తుంది. 18సంవత్సరాలలోపు కలిగిన బాలురు/బాలికలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ చట్టం 2012, నవంబర్ 14 నుంచి అమల్లోకి వచ్చింది.


బాలలు/బాలురకు అనుకూల విధానాలు

- లైంగికదాడి బాధిత బాలుడు/బాలికను ఒకసారి మాత్రమే స్నేహపూరిత వాతావరణంలో ప్రశ్నించాలి.
- రాత్రి సమయాల్లో బాలలను పోలీస్ స్టేషన్లో నిర్బంధించరాదు.
- బాలుడు/బాలిక తన నోటితో చెప్పిన దాన్ని వాంగ్మూలంగా నమోదు చేయాలి.
- విచారణ సమయంలో బాలలకు తరచూ విరామ సమయం ఇవ్వాలి.
- విచారణ నిమిత్తం బాలుడు/బాలికను పదేపదే పిలువరాదు.
- పిల్లలకు తెలియని తనం, అమాయకత్వాలను దృష్టిలో పెట్టుకొని నేరాలకు సంబంధించి రుజువు చేసుకునే భారం నిందితుడిపైనే ఉంచింది.
- ప్రత్యేక కోర్టు అనుమతి లేకుండా బాధిత బాలుడు/బాలిక పేరు, గుర్తింపులను పత్రికలు వెల్లడించడం నిషేధం.
- చట్ట అవగాహనకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలి.

పాఠశాల... పోక్సో చట్టం

పిల్లలు విద్యాభ్యాసన కాలంలో భద్రమైన రక్షిత వాతావరణంలో ఉండడం అనేది చాలాకీలకం. పిల్లలు తమ వ్యక్తిత్వం రూపుదిద్దుకునే మొదటి 12 సంవత్సరాలు పాఠశాలలోనే గడుపుతారు. పిల్లల జీవితంలో ఇల్లు తర్వాత మమేకమైపోయేది వారి పాఠశాల మాత్రమే.

పోక్సో ఇన్‌బాక్స్



పోక్సో చట్టం.. విద్యా నిపుణులు

పిల్లల కౌమార దశలో ఉన్న రోజుల్లో ఎక్కువ కాలం పాఠశాలలోనే గడుపుతారు. ఇతరుల కంటే విద్యా నిపుణుల (ఉపాధ్యాయులతో కలిపి)కే పిల్లలతో కలిసి గడిపే సమయం ఎక్కువ ఉంటుంది. పిల్లలతో సన్నిహిత, స్థిర సంబంధాలను కలిగి ఉండడం, పిల్లలకు సలహా, సహకారాలు అందించగల ప్రత్యేక అవకాశం పాఠశాల సిబ్బందికే ఉంటుంది. పిల్లల్లో ఆత్మవిశ్వాసం రూపుదిద్దుకునే ప్రదేశం పాఠశాల మాత్రమే. లైంగిక దాడికి గురైన పిల్లల్లో జరిగే అంతర్గత సంఘర్షణ వారి శకి సామర్థ్యాలపై ప్రభావం చూపి అభ్యసన స్థాయిని తగ్గిస్తుంది.

ప్రవర్తనలో మార్పు.. విద్యా నిపుణులు..

లైంగిక వేధింపులకు గురైన పిల్లల్లో మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం, లైంగిక వేధింపులు, దాడి, ప్రయత్నం, ప్రేరేపణ జరిగినప్పుడు, జరుగుతున్నప్పుడు అనుమానం కలిగిన ఏ వ్యక్తి అయినా తప్పని సరిగా ఫిర్యాదు చేయాలి. పిల్లల విషయంలో తప్పని సరి కాదు. నేరం గురించి తెలిసినా ఫిర్యాదు చేయకుంటే ఆరు నెలల వరకు శిక్ష లేదా జరిమానా లేదా రెండు విధించే అవకాశముంది. కేసు గురించి స్పెషల్ జువైనెల్ పోలీస్ యూనిట్ లేదా స్థానిక పోలీసులకు ఉచితంగా ఫిర్యాదు చేయవచ్చు. టోల్ ఫ్రీ నం.1098లో సంప్రదించవచ్చు. పిల్లల హక్కుల రక్షణ, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం (పోక్సో) అమలుపై ప్రజల్లో చైతన్యం కలిగించే దిశగా రాష్ట్ర పోలీస్ శాఖ అన్ని శాఖల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు అవగాహన సదస్సులను నిర్వహించింది. పాఠశాలలో విద్యార్థుల భద్రతకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ మార్గదర్శకాలు జారీ చేశారు.

చిన్నారులను గమనిస్తూ ఉండాలి..



హింసకు, లైంగిక దాడికి గురైన పిల్లలు స్వీయ గౌరవాన్ని పెంపొందించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. వ్యతిరేక భావనలు, కుంగుబాటుకు గురవుతారు. పాఠశాలలో పిల్లల ప్రవర్తన ఆక్షేపణీయంగా భరించరాని కష్టంగా ఉన్నా వారికి వీలైనంత మద్దతు అందించాలి. స్కూల్ నుంచి సస్పెండ్ చేయడం లేదా, పంపించివేయడం చేస్తే పిల్లలు డిప్రెషన్‌కు గురయ్యే ప్రమాదముంది. సామాజిక చైతన్యానికి అందరమూ చేయీచేయీ కలపాల్సిన అవసరముంది. బాలలపై లైంగిక వేధింపులు, నేరాలను తరిమికొట్టేందుకు 'జాగో బదలో, బోలో' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.

-డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి, సైకాలజిస్టు, ఫ్యామిలీ కౌన్సెలర్ రిసోర్స్ పర్సన్



అంబేద్కర్ స్టేడియం ఆవరణలోని స్విమ్మింగ్ పూల్‌లో సాధన చేస్తున్న సాయి

స్విమ్మింగ్.. రెజ్లింగ్‌లో కింగ్

- ఎన్‌సీసీ కేడెట్‌గా, డ్యాన్సర్‌గా సత్తా
- విభిన్న రంగాల్లో రాణిస్తున్న సాయితరుణ్
- జాతీయస్థాయిలో పతకాల పంట
- కన్నారం కుర్రాడికి పలువురి ప్రశంస

ఒక్క అంశంలో కాదు.. ఆ కుర్రాడు స్విమ్మింగ్.. రెజ్లింగ్.. ఎన్‌సీసీ.. డ్యాన్స్.. ఇలా నాలుగింట్లో విశేష ప్రతిభ చూపుతూ పలువురి మన్ననలు పొందుతున్నాడు కరీంనగర్‌లోని భగత్‌నగర్‌కు చెందిన తన్నీరు సాయితరుణ్. అంతే కాకుండా జాతీయస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకువస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

-కరీంనగర్ స్పోర్ట్స్



గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న సాయితరుణ్



రెజ్లింగ్‌లో ..

కరీంనగర్ భగత్‌నగర్‌కు చెందిన తన్నీరు సాయితరుణ్ అంతర్గతంగా సహజ ప్రతిభ వెరసి నైపుణ్యం ఉన్న ఆటగాడిగా ఎదిగాడు . బాల్యం నుంచి ఆటలపై ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు లావణ్యలత, మాధవరావు స్టేడియం సమీపాన ఇంట్లో అద్దెకుంటున్నారు. వీరి ఉత్సాహానికి స్విమ్మింగ్ కోచ్ రాజవీరు, సంపత్ ప్రోత్సాహం తోడవడంతో స్వల్ప వ్యవధిలో స్విమ్మింగ్‌లో అనూహ్య ప్రతిభ చూపుతున్నాడు. సాయికిరణ్ ఇప్పటివరకు 15 రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని, 5 స్వర్ణాలు, 9 రజత, 12 కాంస్య పతకాలను కైవసం చేసుకున్నాడు. స్విమ్మింగ్‌లో 50 మీటర్ల ఫ్రీ స్టయిల్, బటర్‌ఫ్లై విభాగంలో రాణిస్తూ పలుసార్లు జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణకు ప్రాతినిథ్యం వహించాడు. 2015లో కోల్‌కతా, 2016 రాజ్‌కోట్(గుజరాత్)లో జరిగిన స్కూల్ నేషనల్స్‌లో పాల్గొన్నాడు. 2015లో కేరళలో జరిగిన దక్షిణ భారత పోటీలు 2016లో బెంగుళూర్‌లో జరిగిన జూనియర్ నేషనల్స్‌లో రాష్ట్రానికి ప్రాతినిథ్యం వహించాడు. ఈ నెల 26 నుంచి ఢిల్లీలో జరుగుతున్న స్కూల్ నేషనల్స్ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొంటున్నాడు.

రెజ్లింగ్‌లో హవా..

ఓ వైపు స్విమ్మింగ్‌లో అద్వితీయంగా రాణిస్తూనే రెజ్లింగ్‌పై ఉన్న ఆసక్తితో కోచ్ అశోక్‌వద్ద శిక్షణ పొందాడు సాయి తరుణ్. కఠినమైన గ్రీకో రోమన్‌లో జిల్లా స్థాయిలో స్వర్ణం సాధించాడు. ఈ నెల 10 నుంచి 12 వరకు కామారెడ్డి జిల్లాలో జరిగిన అంతర్ జిల్లా రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని, పసిడి పతకం సొంతం చేసుకున్నాడు. అలాగే, ఇటీవల మహారాష్ట్రలోని ధూలే జరిగిన జాతీయ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొన్నప్పటికీ తృటిలో పతక అవకాశాలను చేజార్చుకున్నాడు.

ఎన్‌సీసీలో చురుగ్గా..

కేవలం క్రీడల్లోనేగాక దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచే ఎన్‌సీసీలో 8వ తరగతి నుంచి శిక్షణ పొందుతున్నాడు. నృత్యంపై ఉన్న అభిరుచితో స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పలు ప్రదర్శనలు చేసి మంత్రి ఈటల రాజేందర్, కలెక్టర్ సర్ఫరాజ్‌అహ్మద్ నుంచి ప్రశంసలు అందుకున్నాడు. నాలుగు అంశాల్లో సత్తాచాటుతూ భవిష్యత్ ఆశాకిరణంలా ఎదుగుతున్న సాయితరుణ్‌ను ప్రముఖులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

నేవీలో స్థిరపడతా...



ప్రస్తుతం ఎస్సార్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న. నాలుగు అంశాల్లో సత్తా చాటడం ఆనందంగా ఉంది. నిత్యం శ్రమించి అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తా. క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదిగి, నేవీలో ఉద్యోగిగా పనిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా.

-సాయితరుణ్

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital projection & Dolby atmos sound System
11.00, 2.15, 6.00, 9.15PM

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11,15AM
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి 11.00AM
స్వప్న 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11,30 AM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజిగిరి 11.15AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.15 AM
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 AM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50 AM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 5.30 PM

పరమేశ్వర్ 70 ఎంఎం ఎ/సి - షాద్‌నగర్
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి - జనగాం
తిరుమల 70 ఎంఎం ఎ/సి - నిర్మల్
శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మంచిర్యాల
శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఎ/సి - తాండూర్
నర్తకి 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం

SRI VENKATESHWARA FILMS RELEASE

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30 PM, 9.45 PM
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
జిపిఆర్-కూకట్‌పల్లి 4.20
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.35, 10.30
సినీప్లానెట్ - కొంపల్లి 1.30
M CUBE - అత్తాపూర్ 1.30
సినీటౌన్ - మియాపూర్ 9.15
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 4.30

ఆరాధన - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00	జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	రాఘవేంద్ర - మల్కాజిగిరి 11.15, 2.15, 6.15, 9.15
నర్తకి 70ఎంఎం- అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 2.00, 6.00, 9.00PM	జ్యోతి - ఐడిపి బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
రుక్మిణి - పటాన్‌చెరువు 11.00, 2.00, 6.00, 9.00	విజేత - బోరబండ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
	శారద - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00

మరియు మీ అభిమాన థియేటర్లలో.... ASIAN ENTERPRISES

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital projection & Dolby atmos sound System
11.00, 2.15, 5.45, 9.15

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00, 2.00, 6.00, 9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ప్రసాడ్స్ ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00	పివిఆర్ - పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM	సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM	సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM	రాధిక - కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM	పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM	టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM	సినీపోలిస్-మల్కాజిగిరి 10.15, 1.15, 7.15, 10.15PM	M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM	బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM	విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM	తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM	జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM	షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM			సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM	శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
			మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45	ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
				ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	లక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	శ్రీదేవి - చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00	స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీ ప్రేమ - తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజిగిరి 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	సూపర్ - బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00	కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15		విమల్ - బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15		అంబ - మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్, అశోక - హన్మకొండ, లక్ష్మీ - మహబూబాబాద్, భవాని - కాజీపేట, తిరుమల - పాలకుర్తి, మోహన్ - కేసముద్రం, జయశ్రీ - నర్సంపేట్, ఊర్వశీ - భూపాలపల్లి, లక్ష్మి - మరిపెడ, జయ డీలక్స్ - పరకాల, రామకృష్ణ - తొర్రూర్, సనసినిమా - కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం, దుర్గ - కొత్తగూడెం, ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం, సాయిబాలాజీ - సత్తుపల్లి, వెంకటేశ్వర - పాల్వంచ, సీతారామ - మణుగూరు, శ్రీ దుర్గ - బోనకల్, జగదాంబ - వెంకటాపురం, కళాంజలి - ఇల్లందు, శాంతి - మధిర, సాయి సుమన్ - అశ్వారావుపేట, రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల, మెహర్ రంగ - వర్ధ

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్, న్యూ అశోక - గోదావరిఖని, బాలాజీ - జగిత్యాల, విమల్ - సిరిసిల్ల, వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్, వెంకటేశ్వర - కమాన్‌పూర్, శ్రీనివాస - పెద్దపల్లి, లక్ష్మి - మెట్‌పల్లి, లక్ష్మి - కోరుట్ల, అన్నపూర్ణ - హుజూరాబాద్, మురళి డీలక్స్ - జమ్మికుంట, శ్రీ రాజ రాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్, ప్రియా 35ఎంఎం - కామారెడ్డి, వెంకటేశ్వర - బోధన్, మహేశ్వరి - బాన్సువాడ, వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్, శ్రీనివాస - వనపర్తి, శ్రీనివాస - గద్వాల్, బాబా 70 - నారాయణపేట్

శ్రీనివాస - జడ్చర్ల, రవి - నాగర్‌కర్నూల్, పరమేశ్వరి - కొత్తకోట, నేషనల్ - కల్వకుర్తి, వెంకటేశ్వర - కొల్లాపూర్, వెంకట్రామణ - మక్తల్, శివసాయి - ఐజ, శ్రీసాయిరాం - అచ్చంపేట

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర - మిర్యాలగూడ, 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం, కిశోర్ - సూర్యాపేట, వెంకటేశ్వర - కోదాడ, లక్ష్మి - యాదగిరిగుట్ట, భద్రాద్రి - భువనగిరి, శ్రీనివాస - చౌటుప్పల్, వెంకటేశ్వర - నకిరేకల్, శ్రీనివాస - హుజూర్‌నగర్, మనోజ్ - దేవరకొండ, మల్లేశ్వరి - తిరుమలగిరి, సత్యనారాయణ - చండూర్, సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్, శ్రీనివాస - మంచిర్యాల, నారాయణ - నిర్మల్, బాలాజీ - బెల్లంపల్లి, తిరుమల - సిర్పూర్‌కాగజ్‌నగర్, మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్, సీతారామ - సిద్దిపేట, రుక్మిణి - సంగారెడ్డి, మహేశ్వరి - జహీరాబాద్, సంతోష్ - గజ్వేల్, శ్రీనివాస - దుబ్బాక, సాయి డీలక్స్ - నర్సాపూర్, సాయిరాం - రామాయంపేట, సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్, చంద్ర - తాండూరు, శారద - పరిగి, సాయిబాబా - శంకర్‌పల్లి, వెంకటేశ్వర - చేవెళ్ల

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్, కనకదుర్గ - గంగావతి, కొథాలి సంపత్‌కుమార్ - సింధనూర్, శివె - కొప్పల్, అపర్ణ - మాన్వి

ఏసీపీ విచారణ

సుల్తానాబాద్: సుల్తానాబాద్‌కు చెందిన బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డారనే ఫిర్యాదుపై పెద్దపల్లి ఏసీపీ హబీబ్‌ఖాన్ గురువారం విచారణ చేపట్టారు. కదంబాపూర్ గుట్టల్లో నెలరోజుల క్రితం కట్టెలు ఏరేందుకు వెళ్లిన బాలికపై, అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బండి శ్రీనివాస్, పెద్ది నగేష్ అత్యాచారానికి పాల్పడ్డారని ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్నారు. ఏసీపీ అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. సంఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. అత్యాచారం దృశ్యాలను సెల్‌లో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేయడాన్ని ఏసీపీ తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఇంకా ఎవరి ప్రమేయం ఉన్నదనే కోణంలో సాక్ష్యులను విచారిస్తున్నట్లు తెలిసింది. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

పశు వైద్యశిబిరం

పాలకుర్తి: కన్నాలలో ఎన్టీపీసీ సీఎస్ఆర్ అధికారులు గురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు. 1128 పశువులకు వైద్యపరీక్షలు చేసి, 51 మంది రైతులకు పశువుల దాణా, గడ్డి విత్తనాల ప్యాకెట్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు దేవీ స్రవంతి, లక్ష్మీనర్సయ్య, నాయకులు తిరుపతి, వైద్యాధికారులు ఖాన్, కళ్యాణ్ ఉన్నారు.

జీవనోపాధికి వెళ్లి దుర్మరణం

- దుబాయ్ రోడ్డు ప్రమాదంలో కొత్తపల్లి యువకుడి మృతి
- తిరుపతికి భార్య, 2నెలల కూతురు


భూక్యా తిరుపతి(ఫైల్)

ధర్మారం : ఎన్నో ఆశలతో అప్పులు చేసి దుబాయ్ బాట పట్టిన ఆ యువకుడిని రోడ్డు ప్రమాదం కబలించింది. కారు ఢీకొనగా అక్కడికక్కడే మృతిచెందడంతో అతడి కుటుంబం కన్నీరుమున్నీరవుతున్నది.

వివరాలోకి వెళితే.. ధర్మారం మండలం కొత్తపల్లికి చెందిన భూక్యా రాజేశం- మారోని దంపుతులకు ఇద్దరు కొడుకులు, కూతురు. వీరిది పేద కుటుంబం కావడంతో మూడేళ్ల క్రితం రాజేశం దుబాయ్‌కు వెళ్లి ఉపాధి పొందుతున్నాడు. రాజేశం ఒకసారి స్వగ్రామానికి వచ్చి ఆరునెలల అనంతరం మళ్లీ వెళ్లాడు. అతడి ఇద్దరు కొడుకులు పెద్దవారుకావడంతో వారిని కూడా దుబాయ్ తీసుకెళ్లాలనుకున్నాడు. ముందుగా చిన్న కొడుకు శ్రీనివాస్‌ను మూడునెలల క్రితం దుబాయ్‌కు తీసుకెళ్లగా, అక్కడ సోనాపూర్‌లో పని చేస్తున్నాడు. అనంతరం రాజేశం పెద్ద కొడుకు తిరుపతి(22) కూడా దుబాయ్ వెళ్లాలని అనుకొని గ్రామంలోని పలువురి వద్ద ₹80 వేలు అప్పు చేశాడు. 25.11.2017న వెళ్లాడు. అక్కడ ఎల్ఎల్‌సీ కంపెనీలో చేరి ఉపాధి పొందుతున్నాడు. రాజేశంతోపాటు ఆయన ఇద్దరు కొడుకులు దుబాయ్‌లోని వేర్వేరు ప్రదేశాల్లోని కంపెనీల్లో ఉపాధి పొందుతుండడంతో ఆ కుటుంబం ఎంతో సంతోషపడింది. ఇక తమకు అప్పుల బాధలు తీరినట్లేనని భావించింది. ఆ కుటుంబంలో సంతోషం ఎంతో కాలం నిలువలేదు. తిరుపతి దుబాయ్‌లో ఈ నెల 1న తన ఇద్దరు స్నేహితులతో కలిసి రోడ్డు దాటుతుండగా ఓ కారు ఢీకొట్టడంతో ముగ్గురు గాయపడ్డారు. దీంతో తిరుపతి అక్కడికక్కడే మృతి చెందా డు. రాజేశం తన కొడుకు తిరుపతి మృతి చెందిన సమాచారాన్ని కొత్తపల్లిలో కుటుం బానికి అందించడంతో వారు కన్నీరుమున్నీరవుతున్నారు. తిరుపతికి తల్లి మారోనితోపాటు భార్య శ్రీలత, రెండు నెలల పాప ఉంది. చేసిన అప్పులు తీరకపోగా, దుర్మ రణం చెందడంతో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి. చిన్నపాపతో తిరుపతి భార్య విలపిస్తున్న తీరును చూసి గ్రామస్తులు కంటతడి పెట్టారు. ఈ నెల 6న తిరుపతి మృతదేహం గ్రామానికి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామస్తులు చెప్పారు.


రెండునెలల పాపతో తిరుపతి భార్య, తల్లి

హెడ్‌కానిస్టేబుల్‌కు ఏఎస్‌ఐగా పదోన్నతి


రాజయ్యను అభినందిస్తున్న పెద్దపల్లి సీఐ ఎడ్ల మహేశ్

పాలకుర్తి: బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వై రాజయ్య ఏఎస్‌ఐగా పదోన్నతి పొందడంతో పెద్దపల్లి సీఐ ఎడ్ల మహేశ్ గురువారం స్టార్స్ అందజేసి, అభినందించారు. 1989 బ్యాచ్‌కు చెందిన రాజయ్య 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందగా 2018లో ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ నెల 31న పదవీవిరమణ పొందనున్నారు. పదోన్నతి రావడంపై హర్షం వ్యక్తం చేశారు.

బీరుబాటిల్‌లో చెత్త

పాలకుర్తి: కన్నాల జీడీనగర్‌లోని మద్యం దుకాణంలో కన్నాల బోడగుట్టపల్లికి చెందిన మత్యాల రాయలింగు గురువారం కొనుగోలు చేసిన ఓ బీరుబాటిల్లో చెత్త వచ్చింది. రాయలింగు మిత్రులతో కలిసి మద్యం దుకాణానికి వెళ్లి బీర్ బాటిల్ కొనుగోలు చేశాడు. దాని అడుగుభాగంలో చెత్తను గమనించిన రాయలింగు, దుకాణం నిర్వాహకులకు చూపించారు. కంపెనీ తయారీలో జరిగిన పొరపాటుకు తమకు సంబంధం లేదని చెప్పడంతో మందుబాబులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పారిశుధ్య నిర్వహణపై అవగాహన

- విఠల్‌నగర్ వాసులతో రామగుండం కమిషనర్ సమావేశం

రామగుండం కార్పొరేషన్: పారిశుధ్య నిర్వహణపై 35వ డివిజన్ విఠల్‌నగర్ ప్రజలకు కమిషనర్ శ్రీనివాస్‌రావు గురువారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. స్థానిక సీనియర్ సిటీజన్ హాల్‌లో ప్రజలతో పలు విషయాలపై చర్చించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త కనిపిస్తే పారిశుధ్య అధికారులు, సిబ్బందికి ఫిర్యాదు చేయాలనీ, ప్రతి ఇంటికి వచ్చే రిక్షా కార్మికులకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయాలని సూచించారు. క్లీన్ సిటీ కోసం చేపట్టే చర్యల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి వారం పొడి చెత్తను కొనుగోలు చేసేందుకు ఇప్పటికే నగరంలోని పలు స్క్రాప్ దుకాణ యజమానులకు సూచనలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ కార్పొరేషన్ శాఖ అధ్యక్షుడు దీటి బాలరాజు, కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, పారిశుధ్య పర్యవేక్షకులు పవన్ కుమార్, సారయ్య, ఉమా మహేశ్వర్, ఏఈ రమాదేవి తదితరులున్నారు.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్

నారాయణ కుటుంబానికి ఎమ్మెల్యే మధు అభినందన


అభినందన పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే పుట్ట మధు

పాలకుర్తి: కన్నాలలో మల్క నారాయణ(73) ఇటీవల మృతి చెందగా అతడి కుటుంబసభ్యులు నేత్రదానం చేశారు. గురువారం సదాశయఫౌండేషన్ నిర్వహించిన సన్మానసభకు మంథని ఎమ్మెల్యే పుట్ట మధు హాజరై మల్క నారాయణ కుటుంబ సభ్యులకు అభినందన పత్రం అందజేశారు. నారాయణ కొడుకు కన్నాల సింగిల్‌విండో చైర్మన్ రామస్వామి, అతడి సోదరులు సారయ్య, శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో జడ్పీ సభ్యులు కందుల సంధ్యారాణి, నారాబ్రహ్మయ్య, సీహెచ్ లింగమూర్తి, శంకర్, బాణయ్య, పృథ్వీ, ఆలయ ఫౌండేషన్ సభ్యులు రాము, రాజేందర్, శివ, దయానంద్, గులాబ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమాల్లో జన్మదిన వేడుకలు

రాంమందిర్ ఏరియా: టీవీ యాంకర్ కత్తి కార్తీక జన్మదినం పురస్కరించుకొని స్వచ్ఛంద సంఘాల సలహాదారుడు దయానంద్ గాంధీ ఆధ్వర్యంలో ఆర్‌సీఓఏ క్లబ్ దగ్గర ఉన్న ఆదరణ నిస్సహాయ పిల్లల ఆశ్రమంలో గురువారం వేడుకలు చేపట్టారు. పిల్లల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ భాష, యా సకు కార్తీక మరింత గుర్తింపు తీసుకువచ్చారని వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ వెలుగు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గడ్డం శ్యాం, గడ్డం మల్లేశ్, ఆశ్రమ నిర్వాహకులు ఈవీ లక్ష్మి, కృష్ణ, శ్రీనివాస్, అర్చన పాల్గొన్నారు.



తబితాలో బాలుడికి స్వీటు తినిపిస్తున్న చందర్


పిల్లలకు కేక్ తినిపిస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

రాంమందిర్ ఏరియా: ఆర్‌సీఓఏ క్లబ్ దగ్గర ఉన్న ఆదరణ నిస్సహాయ పిల్లల ఆశ్రమంలో గురువారం విద్యానగర్‌కు చెందిన ప్రశాంత్, శ్రావణి కుమారుడు సహస్రన్ 4వ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు, కూల్‌డ్రింక్స్, స్వీట్లు పంచారు. అనంతరం ఆశ్రమానికి 25 కిలోల బియ్యం అందజేశారు. ఇక్కడ ఆశ్రమ నిర్వాహకులు లక్ష్మి, కృష్ణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

తబితా ఆశ్రమంలో..

రామగుండంరూరల్: రామగుండం పట్టణానికి చెందిన బొడ్డుపల్లి సరితాశ్రీనివాస్ కొడుకు ఆశ్వంత్ 13వ పుట్టినరోజు సందర్భంగా తబితా ఆశ్రమలో అన్నదానం చేశారు. ఏటా ఆశ్రమంలోని చిన్నారుల సమక్షంలో కొడుకు పుట్టిన రోజు వేడుకలు చేసుకుంటున్న శ్రీనివాస్ దంపతులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో నాయకులు కోరుకంటి చందర్, కన్నూరి సతీశ్‌కుమార్, ఈదునూరి హరిప్రసాద్, ఎండీ సాజిద్, ఈదునూరి నర్సింగ్, ఆరుముళ్ల కనుకపాల్, భీమనాథం శ్రీధర్, పొన్నాల శ్రీనివాస్ తదితరులున్నారు.

గ్రామ పంచాయతీ ఎదుట నిరసన

జగిత్యాల రూరల్ : జగిత్యాల మండలంలోని తిప్పన్నపేట గ్రామంలో గురువారం తహసీల్దార్ మధుసూదన్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులపై అధికారులను అదే గ్రామానికి చెందిన చిత్తారి ప్రభాకర్ నిలదీశాడు. దీంతో మూడో వార్డు సభ్యుడు రంజిత్ జోక్యం చేసుకోవడంతో మాటామాటా పెరిగి వాగ్వాదం జరిగింది. దీంతో వార్డు సభ్యుడు తనను అసభ్య పదజాలంతో దూషించాడంటూ చిత్తారి ప్రభాకర్ గ్రామ పంచాయతీ ఎదుట ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న మాల మహానాడు నాయకులు చిత్తారి ప్రభాకర్‌కు మద్దతు తెలిపారు. ఈ క్రమంలో రంజిత్ క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమనిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రౌతు గంగాధర్, వైస్ ఎంపీపీ గంగం మహేశ్, మాల మహానాడు నాయకులు అటుకుల జాన్సన్, శ్రీహరి, మెరుగు లక్ష్మణ్, పోతుల లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

మల్యాల: మండలంలోని పోతారం, రాజారాం గ్రామ పంచాయతీల ఆవరణలో గురువారం ప్రభుత్వ పథకాల నిర్వహణ ద్వారా లబ్ధిదారులకు జరిగే ప్రయోజనాల గురించి జిల్లా ప్రజా సమాచార అధికారి ఆధ్వర్యంలో కళా బృందాలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాకారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పర్శురాం గౌడ్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడి కేసు నమోదు

జగిత్యాల రూరల్ : జగిత్యాల మండలంలోని వెల్దుర్తి అనుబంధ గ్రామమైన బావోజిపల్లెలో ఓ యువతిని అదే గ్రామానికి చెందిన మేకల ప్రసాద్ లైంగికదాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జనవరి 2న యువతి అదే గ్రామానికి చెందిన స్నేహితురాలి ఇంటికి బీడీలు చేసేందుకు వెళ్లి రాత్రి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో అడ్డగించిన ప్రసాద్ పక్కనే నిర్మాణంలో ఉన్న కల్లె లాలయ్య ఇంట్లోకి లాక్కెళ్లి లైంగిక దాడి చేశాడని బాధితురాలి ఫిర్యాదు మేరకు గురువారం ప్రసాద్‌పై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

తరగతులకు హాజరు కావాలి

రాయికల్ : సార్వత్రిక విద్యాపీఠం పదో తరగతిలో నమోదు చేసుకున్న అభ్యాసకులు అధ్యయన కేంద్రంలో నిర్వహించే బోధనా తరగతులకు పత్పనిసరి హాజరు కావాలని ఒపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కడార్ల లక్ష్మీనారాయణ తెలిపారు. రాయికల్ బాలుర ఉన్నత పాఠశాలలో ఓపెన్ పదోతరగతి అభ్యాసకులకు గురువారం పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా తరగతులకు హాజరై ఉపాధ్యాయుల చెప్పే విషయాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు చెరుకు మహేశ్వరశర్మ, శ్రీని వాస్, తిరుపతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

పొరపాట్లను సరిచేయాలి

జగిత్యాల కలెక్టరేట్ : భూ రికార్డుల శుద్ధీకరణలో చిన్న చిన్న పొరపాట్లు ఉంటే వెంటనే సవరించాలని జాయింట్ కలెక్టర్ రాజేశం అన్నారు. జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డెన్‌లో గురువారం భూ రికార్డుల శుద్ధీకరణ పై జిల్లాలోని రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భూ రికార్డుల ప్రక్షాళన పూర్తయిందనీ, ఏ మండలంలోలైనా రికార్డుల్లో పొరపాట్లు దొర్లినట్లయితే సరిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో శ్యామ్ ప్రకాష్, ఆర్‌డీవో నరేందర్, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పేరెంట్స్ కమిటీ సమావేశం

మల్యాల (కొడిమ్యాల): కొడిమ్యాల మండలంలోని తిప్పాయపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ టి రవీందర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమయ్యే విధానాలను ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రత్యేక తరగతుల నిర్వాహణ, ఉత్తేజం కార్యక్రమం, హాజరు, వంద శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకుసూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ పర్లపెల్లి నర్సయ్య, వార్డు సభ్యుడు మధు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అధికారులు

ప్రోత్సాహక బహుమతులు ప్రదానం

మల్యాల (కొడిమ్యాల) : ఈ నెల 12న వివేకానందుని 155వ జయంతిని పురస్కరించుకొని నాచుపెల్లి పాఠశాలలో ముందస్తుగా అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. నాచుపెల్లి ప్రాథమిక పా ఠశాలలో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఫొటో ఆల్బమ్‌తో కూడిన ప్రోత్సాహక బహుమతులను ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ ప్రసాద్ అందజేశా రు. ఈ కార్యక్రమంలో కంచర్ల గంగాచారి, ఆకునూరి తిరుపతి, మహేందర్, వివేకానంద యూత్ సభ్యులు పాల్గొన్నారు.


బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

అధిగమిస్తేనే అగ్రస్థానం

పెద్దపల్లి ప్రతినిధి, నమస్తే తెలంగాణ: పరిపాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వ కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన క్రమంలో పెద్దపల్లి జిల్లా 2016లో విజయదశమి రోజున ఉనికిలోకి వచ్చింది. జిల్లాకు మొదటి కలెక్టర్‌గా అలుగు వర్షిణిని ప్రభుత్వం నియమించింది. ఏడు నెలల కాలంలో తనదైన శైలిలో పాలన కొనసాగించిన వర్షిణి, అతి తక్కువ కాలంలోనే ప్రజలకు దగ్గరైంది. అనంతరం అప్పటి జేసీ, ఇన్నాళ్లూ ఇన్‌చార్జి కలెక్టర్‌గా పనిచేసి ఇటీవలె విరమణ పొందగా, ప్రభుత్వం మంచిర్యాల జిల్లా కల్టెర్ ఆర్వీకర్ణన్‌కు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించింది. ఆ తర్వాత మూడు రోజులకే నూతన కలెక్టర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జనగామ జిల్లా కలెక్టర్ శ్రీ దేవసేనను జిల్లా కలెక్టర్‌గా నియమించగా, ఆమె రేపు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ క్రమంలో జిల్లాలో పలు ప్రధాన సమస్యలు ఆమెకు స్వాగతం పలుకుతున్నాయి. ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ పనులను వేగవంతం చేయడం, విద్య, వైద్యం, సంక్షేమ పథకాలు, రహదారులపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

■ ప్రాజెక్టుల రీడిజైనింగ్‌లో భాగంగా ఉత్తర తెలంగాణకు పెద్దపల్లి జిల్లా నీటి హబ్‌గా మారబోతున్నది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా గోదావరి నదిపై నిర్మిస్తున్న వరుస బ్యారేజీలు పంప్‌హౌస్‌ల ద్వారా నీటిని జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌కు తరలించి ఇక్కడి నుంచి రాష్ట్రంలోని 15జిల్లాకు తరలించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. 18లక్షలకు పైగా ఎకరాలకు సాగు నీరందించడంతోపాటు తాగునీటి అవసరాలు, పరిశ్రమల అవసరాలు తీర్చడం ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. ప్రాజెక్ట్‌లో భాగంగా జిల్లాలో చేపడుతున్న పనులను ఈ ఏడాది జూన్ వరకు పూర్తి చేసి, వానాకాలం పంటలకు నీరందించాలని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృతనిశ్చయంతో ఉండగా, జిల్లాలోని నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన బాధ్యత కొత్త కలెక్టర్‌పై ఉన్నది.

■ అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళన జిల్లాలో డిసెంబర్ 31న ముగిసింది. ఈనెల 26న రైతులకు కొత్త పాస్ పుస్తకాలు అందజేయాలని సీఎం నిర్ణయించారు. ప్రక్షాళన సమయంలో పలువురు రెవెన్యూ సిబ్బంది పని తీరును ఇన్‌చార్జి కలెక్టర్‌గా పని చేసిన ప్రభాకర్ రెడ్డి తప్పుబట్టడడంతోపాటు ఒకే రోజు జిల్లాలోని 13మంది తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం ఆసమయంలో సంచలనమైంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని రెవెన్యూ సిబ్బందితో పక్రియ వేగవంతం అయ్యేలా పర్యవేక్షించి, రైతుల కు పట్టాదారు పాసు పుస్తకాలు గడువులోగా ఇప్పించాల్సి ఉంది.

■ జిల్లా ప్రజల వరప్రదాయణి అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీళ్లు ప్రతియేటా చివరి ఆయకట్టు వరకు



అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది ప్రభుత్వం తీసుకున్న 'టెల్ టూ హెడ్' విజయవంతం కావడంతో చివరి ఆయకట్టుకు సాగు నీరు అందింది. ఈ సారి యాసంగిలో రైతులు పెద్ద ఎత్తున వరి సాగు చేస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటి విడుదల చేస్తున్న నేపథ్యంలో చివరి ఆయకట్టుకూ నీరందించించేందుకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్‌పై ఉన్నది.

■ గొల్ల,కుర్మలకు జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గొర్రెల పంపిణీకి శ్రీకారం చుట్టగా, జిల్లాలో ప్రక్రియ ఇప్పటి వరకు 40శాతం మాత్రమే పూర్తయింది. మొదటి విడతలో 10,250 యూనిట్లు, రెండో విడతలో 10,250గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలని నిర్ణయించగా, ఇప్పటి వరకు 4వేల యూనిట్లు మాత్రమే గ్రౌడింగ్ అయ్యాయి. ఈ ఏడాది మార్చి వరకు మొదటి విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాల్సి ఉన్నది. ఈనేపథ్యంలో కార్యక్రమాన్ని జిల్లాలో వేగవంతం చేయాల్సిన అవసరం ఉన్నది.

■ పేద ప్రజలకు ఖర్చు లేకుండా నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని ప్రతి నియోజకవర్గానికి ఎస్సీ, మైనార్టీ, బీసీ గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేసింది. జిల్లాలో కొత్తగా ఏర్పాటైన పలు గురుకుల పాఠశాలకు సొంత భవనాలు లేకపోవడంతో ప్రస్తుతం అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. గురుకుల పాఠశాలకు కొత్త భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

■ జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి 1400డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు ఇవ్వగా, నిర్మాణం వేగవంతం చేయాల్సి ఉన్నది.

■ ప్రభుత్వ వైద్యం విషయానికి వస్తే.. జిల్లాలో కొద్ది రోజులుగా వైద్యం అందని ద్రాక్షలా మారుతున్నది. జిల్లా కేంద్రంలోని పెద్దాసుపత్రిని జిల్లా ప్రధాన ఆసుపత్రిగా మార్చాలని నిర్ణయించినప్పటికీ ఇప్పటి వరకు అడుగు ముందుకు పడలేదు. కేసీఆర్ కిట్ల ప్రభావంతో గోదావరిఖనిలోని ఏరియా ఆసుపత్రి, మంథని ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరుగగా, తగ్గట్టుగా సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు కల్పించి ప్రజలకు వైద్యాన్ని చేరువలోకి తీసుకురావాల్సిన బాధ్యత కొత్త కలెక్టర్‌పై ఉన్నది.

■ విద్యా సంస్థల విషయంలో పెద్దపల్లి జిల్లా వెనుకబడి ఉందని చెప్పుకోవాలి. ప్రైవేట్ పరంగా ఒక్కటి, రెండు మంచి గుర్తింపు ఉన్న విద్యా సంస్థలు ఉన్నప్పటికీ ప్రభుత్వ పరంగా చెప్పుకోదగిన విద్యా సంస్థలు లేవు. సెంటినరీ కాలనీలోని జేఎన్‌టీయూ, గోదావరిఖనిలోని ప్రభుత్వ పీజీ కళాశాల తప్ప మిగిలిన చోట్ల ఇంటర్ వరకు మాత్రమే కళాశాలు ఉన్నాయి. జిల్లాలో పని చేస్తున్న చాలా మంది ఉపాధ్యాయులు కరీంనగర్, వరంగల్, హన్మకొండ వంటి ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. వరంగల్, కాజీపేట, హన్మకొండ నుంచి వస్తున్న వారు రైలు మార్గంలో రావడంతో విద్యార్థుల చదువులు సాగడం కొంత ఇబ్బందికరంగానే మారింది. విద్యా వ్యవస్థలపై దృష్టి సారించి ప్రభుత్వ విద్యను గాడిలో పెట్టే బాధ్యతను సైతం కలెక్టర్ శ్రీదేవసేన తీసుకోవాల్సి ఉంది.

■ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లా నీరందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని 14మండలాల్లోని 444గ్రామాలకు వచ్చే జూన్ నాటికి నీరందిచాల్సి ఉంది. ఇప్పటికే ప్రధాన పైప్‌లైన్ పనులు పూర్తి కావడంతో గ్రామాల్లో పైప్‌లైన్ పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో నిత్యం సమీక్షించాల్సిన పరిస్థితి ఉంది.


■ అక్షరాస్యత విషయానికి వస్తే జిల్లాలో అక్షరాస్యత శాతం 60.07శాతం మాత్రమే.. జిల్లాలో 7,91, 836కాగా ఇందులో 4,75,709 అక్షర్యాసులు, ఇందులో పురుషుల సంఖ్య కాగా 2,67,654 కాగా మహిళల సంఖ్య 2,08,055గా నమోదు అయిం ది. పురుషుల్లో 67.31శాతం అక్ష్యరాస్యత సాధించగా మహిళల్లో 52.77శాతం అక్షరాస్యత సాధించారు. జిల్లాను 100శాతం అక్షరాస్యత సాధించే విధంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది.

■ అటవీ విస్తీర్ణంలో రాష్ట్రంలో జిల్లా కింది నుంచి మూడో స్థానంలో ఉంది. అతి తక్కువ అటవీ విస్తీర్ణం ఉన్న జిల్లాగా మూడో స్థానంలో జిల్లా నిలిచింది. ఈనేపథ్యంలో హరితహారంలో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి, సంరక్షించి అటవీ విస్తీర్ణం పెంచాల్సిన బాధ్యత కలెక్టర్‌పై ఉంది. ఇప్పటి వరకు నిర్వహించిన మూడు విడతల్లోని హరితహారం మొక్కల సంరక్షణపై దృష్టి సారించడంతో పాటు నాలుగో విడత హరితహారంకు సన్నద్ధం కావాల్సి ఉంది.

■ కొత్త జిల్లాల్లో ప్రభుత్వం నూతన కలెక్టరేట్ల నిర్మాణం చేస్తున్నది. పెద్దపల్లిలో సైతం కలెక్టరేట్ నిర్మాణ పనులు చేపట్టారు. కొత్త జిల్లాలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈనేపథ్యంలో జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న కలెక్టరేట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి. కొత్తగా ఏర్పాటు అయిన మండల కేంద్రంలో ప్రభుత్వ భవనాల నిర్మాణం, ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను కింది స్థాయి వరకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉంది.

హత్య కేసులో నలుగురికి జీవిత ఖైదు

కరీంనగర్ లీగల్ /ఫెర్టిలైజర్‌సిటీ: పాత కక్షలతో ఓ యువకున్ని కత్తులతో పొడిచి హత్య చేసిన నేరంలో నలుగురు నిందితులకు గురువారం జీవిత ఖైదు, రూ. 1500 చొప్పున జరిమానా విధిస్తూ కరీంనగర్ స్పెషల్ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి నాగరాజు తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని కాశోజీనగర్‌కు చెందిన దాసరి చందు పలు నేరాల్లో నిందితుడు. ఇతనిపై హత్య కేసు కూడా నమోదైంది. చందు హైదరాబాద్‌లో ఉండగా లీలపు వంశీ అనే యువకుడు తనను ఎడ్లపల్లి శ్రవన్‌కుమార్ అనే వ్యక్తి చంపుతానని బెదిరిస్తున్నాడని తెలిపాడు. దీంతో చందు వంశీని నెల రోజుల పాటు తన గదిలోనే ఉంచుకోగా ఇరువురి మధ్య గొడవలు జరిగి కక్షలు పెంచుకున్నారు. తదుపరి చందు గోదావరిఖనికి వచ్చేశాడు. వంశీ కొంతమంది యువకులతో కలిసి గ్రూప్‌గా ఏర్పడగా, చందు కూడా మరి కొంత మంది యువకులతో గ్రూపు ఏర్పాటు చేసుకొని నాగ్‌పూర్ నుంచి ఆయుధాలు తెప్పించుకున్నాడు. కొంతకాలం చందు ఖమ్మంలో ఉండగా అక్కడ ఓ యువతిని వేధించగా కేసు నమోదైంది. న్యాయస్థానంలో నేరం రుజువు కావడంతో ఏడాది జైలు శిక్ష పడింది. చందు జైలులో ఉండగా నీలపు వంశీ తన మిత్రుడు బోయిని ప్రశాంత్, మరికొంత మందితో కలిసి చందు మిత్రుడైన దినేశ్‌కుమార్‌ను కొట్టడంతో వారిపై కేసు నమోదైంది. తదుపరి చందు జైలు నుంచి విడుదలై రాగానే వంశీపై దాడి చేయాలని ప్రయత్నించగా అతను హైదరాబాద్ పారిపోయాడు. బోయిని ప్రశాంత్ 2014 నవంబర్ 14న చందుకు ఫోన్ చేసి వంశీ ఇంటి వద్ద ఉన్నాడని సప్తగిరికాలనీకి వచ్చి కలువాలని తెలిపాడు. అదే రోజు రాత్రి 9 గంటలకు చందు అతని మిత్రులు శ్రీకాంత్, దినేశ్‌కుమార్, మహ్మద్ హనీజ్‌తో కలిసి సప్తగిరి కాలనీకి వెళ్లాడు. ప్రశాంత్‌కు గతంలోనే కాలుకు గాయం కాగా బ్యాండెజ్ మార్చుకునేందుకు ప్రదీప్ అనే యువకుడితో కలిసి స్థానిక వైద్యుడి వద్దకు వెళ్లాడు. విషయం తెలుసుకున్న చందు అతని మిత్రులు శ్రీకాంత్, దినేశ్‌కుమార్, హనీజ్‌లు వెళ్లి కత్తులతో ప్రశాంత్‌పై దాడి చేయగా అక్కడే ఉన్న 'శ్రీనివాస్' క్లినిక్ లోపలికి పరుగెత్తాడు. ప్రశాంత్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించగా నిందితులు పారిపోయాడు. ప్రశాంత్ తండ్రి గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఐ శ్రీధర్ కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు తదుపరి నిందితులను డీఎస్పీ మల్లారెడ్డి అరెస్టు చేసి కోర్టులో చార్జీషీటు దాఖలు చేశారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి నాగరాజు గురువారం నిందితులైన దాసరి చందు (23), చలిగంటి శ్రీకాంత్ (20), సాయిని దినేశ్ కుమార్ (23), మహ్మద్ హనీజ్ (20)లకు జీవిత ఖైదుతో పాటు రూ. 1500 చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. నిందితులు చందు, శ్రీకాంత్‌లపై రౌడీషీట్ నమోదైనట్లు పోలీసులు తెలిపారు. కాగా నిందితులను జిల్లా కేంద్రంలోని జైలుకు తరలించారు.




గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ



మేషం : అనుకున్న పనులు సమయానికి పూర్తి కాకపోవటం లేదా అనుకోని అడ్డంకులు రావటం వలన మానసికంగా చికాకుకు, కలతకు లోనవుతారు. మీ స్నేహితుల కారణంగా సమస్య కొంత తగ్గుతుంది. మీ పిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. ఆర్థిక సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

వృషభం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకుని అవమానం పాలవకండి.





మిథునం మీ మనసు, ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనాలోచిత నిర్ణయాల కారణంగా ఆత్మీయులతో వివాదాలు ఏర్పడటం కానీ, వారి కోపానికి గురవటం కానీ జరగవచ్చు. ఉద్యోగం , పని విషయంలో నిర్లక్ష్యం చేయకండి. మీ బంధువులలో ఒకరి నుంచి అనుకోని సాయాన్ని పొందుతారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఆర్థిక విషయాలు పెద్దగా అనుకూలించవు.

కర్కాటకం : ఇతరులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. మీ మాటతీరు కానీ, వ్యవహార శైలికానీ ఎదుటివారిని ఇబ్బంది పెట్టే అవకాశముంది. వివాదాల్లో తలదూర్చకండి, దాని కారణంగా మీ ఆత్మీయులు దూరమయ్యే అవకాశముంటుంది. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది.





సింహం : మీ స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. మీ జీవితభాగస్వామి మీకు అనుకోని బహుమతి అందించే అవకాశమున్నది. ఉద్యోగ విషయంలో సామాన్యదినం. ఎక్కువసేపు ఇంటిలో ఉండాలని, కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు.

కన్య : ఈ రోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. ఖర్చులు పెరిగే అవకాశముంటుంది. మీ కుటుంబ సభ్యుల కొరకు లేదా విలువైన వస్తువులు కొనుగోలు చేయటం కొరకు ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. మీ మాట కారణంగా ఇబ్బందులు వచ్చే అవకాశముంటుంది.





తుల : ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. అనుకోని విధంగా డబ్బురావటం కానీ, లేదా మిత్రులు, బంధువుల ద్వారా ఆర్థిక సహాయం అందటం కానీ జరుగుతుంది. మీరు తలపెట్టిన పనులు సులువుగా పూర్తి చేయగలుగుతారు. ఉద్యోగంలో కానీ వ్యాపారంలో కానీ అనుకోని శుభపరిణామాలుంటాయి.


వృశ్చికం : మీ వ్యాపార లేదా ఉద్యోగ సంబంధ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. అలాగే విదేశీయానం గురించి కానీ, ఉద్యోగంలో మార్పు గురించి కానీ మీరు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్థి సంబంధ వ్యవహారాలకు, పై అధికారులను కలవటానికి అనుకూల దినం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.






ధనుస్సు : దూరప్రదేశం నుంచి వచ్చిన మిత్రులను కానీ, చిన్ననాటి మిత్రులను కానీ కలుసుకుంటారు. అలాగే విదేశీయానానికి సంబంధించి ఒక ముఖ్యసమాచారాన్ని అందుకుంటారు. పని ఒత్తిడి కారణంగా అలసటకు గరవుతారు. అనుకోని ఖర్చులు అవుతాయి. ఆధ్యాత్మిక క్షేత్రదర్శనం చేసుకుంటారు.

మకరం : చేపట్టిన పనుల్లో అనుకోని ఆటంకాలు ఎదురవుతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. మానసికంగా ఒత్తిడికి లోనవుతారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. అపార్థాల కారణంగా బంధువులతో వివాదాలు ఏర్పడతాయి. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మీ పిల్లల గురించి శుభవార్త వింటారు.





కుంభం : ఈ రోజు మీ వృత్తికి సంబంధించిన ఒప్పందాలు పూర్తి చేస్తారు. కొత్త ప్రాజెక్టులు కాంటాక్టులు పూర్తి చేస్తారు. మీ వ్యాపార భాగస్వామితో వ్యవహారం చేసేటప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర అపోహలకు తావివ్వకండి. మీ జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో అనుకూల ఫలితాలు ఏర్పడతాయి.

మీనం : ఈ రోజు మీరు చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. ఆవేశానికి, అత్యుత్సాహానికి పోకుండా పనులు పూర్తి చేయండి. మీ పై అధికారులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్త అవసరం. మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. బ్యాంకు లేదా వ్యక్తుల నుంచి రావలసిన ఆర్థిక సహాయం అందుతుంది.



సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

ఉచిత శిక్షణ

గోదావరిఖని, నమస్తే తెలంగాణ: ఆర్జీ-1 సేవా సమితి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు సీఎస్ఆర్‌లో భాగంగా స్వయం ఉపాధి కోర్సులు కంప్యూటర్ డీటీపీ, మల్టీ మీడియాలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఆర్జీ-1 అధికార ప్రతినిధి తెలిపారు. మార్కండేయ కాలనీలోని ఫేస్ కంప్యూటర్, భాను మల్టీ మీడియా శిక్షణ కేంద్రాల్లో ఉచిత శిక్షణకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 8 తేదీలోగా సింగరేణి సేవా సమితి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

సంతపై తొలగిన సందిగ్ధత

యైటింక్లయిన్‌కాలనీ : కాలనీలో సోమవారం సంత కొనసాగింపుపై సందిగ్ధత తొలగింది. ఎనిమిదేండ్లుగా కాలనీలో షాపింగు కాంప్లెక్స్ వద్ద గురువారం సంత, తారక రామానగర్ సమీపంలో సోమవారం సంత కొనసాగుతున్నది. దీంతో స్థానికులకు రెండు రోజులు తాజా కూరగాయలు లభిస్తున్నాయి. నెల రోజుల క్రితం సోమవారం సంతలో చోరీలు జరుగుతున్నాయనీ, వ్యాపారాన్ని దూరంగా చేసుకోవాలని పోలీసులు వ్యాపారులపై ఒత్తిడి చేయడంతోపాటు కేసులు నమోదు చేశారు. దీంతో వ్యాపారులు రెండు వారాలుగా సంత్ బంద్ పాటించగా, కాలనీ వాసులు కూరగాయలకు ఇబ్బందికి పడుతున్నారు. దీంతో గురువారం సంత రోజున నాయకులు టూటౌన్ సీఐ సీహెచ్ వెంకటేశ్వర్లు సోమవారం సంత నిర్వహించాలని వ్యాపారులతో చర్చించారు. అధికారులు, నాయకుల హామీతో సమస్య కొలిక్కివచ్చింది.

గనుల్లో ఉత్పత్తిని పెంచాలి

■ డైరెక్టర్లు భాస్కర్‌రావు, చంద్రశేఖర్ ■ ఆర్జీ-2, ఏఎల్పీలో పర్యటన


అధికారులతో సమీక్షిస్తున్న డైరెక్టర్లు

యైటింక్లయిన్‌కాలనీ : భూగర్భ గనుల్లో ఉత్పత్తిని పెంచేలా ఎస్డీఎల్, ఎల్‌హెచ్‌డీ యంత్రాల పనితీరును మెరుగుపర్చాలని అధికారులను డైరెక్టర్ పీపీ భాస్కర్‌రావు , (ఆపరేషన్) చంద్రశేఖర్ ఆదేశించారు. ఆర్జీ-2 జీఎం కార్యాలయంలో జీఎం విజయపాల్‌రెడ్డితోపాటు ఇతర ఉన్నతాధికారులతో డివిజన్ ఉత్పత్తి ఉత్పాదకతపై వారు గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డివిజన్‌కు ఓసీపీ-3 తలమానికమని అలాంటి ప్రాజెక్టు ఉత్పత్తి, ఉత్పాదకత, ప్రాజెక్టు విస్తరణపై పీఓ జె.రమేశ్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వార్షిక లక్ష్యసాధనపై సమష్టి కృషితో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఎస్ఓటూ జీఎం కొండమీది రవీందర్, జీఎం(ఐఈడీ) రుశేంద్రుడు, వీకేపీ గ్రూప్ ఏజెంట్ కరుణాకర్, వీకేపీ మేనేజర్ జీఎల్ ప్రసాద్, 7ఎల్ఈపీ మేనేజర్ నర్సింహరావు, ఐఈడీ డీజీఎం చిరంజీవులు తదితరులున్నారు.

పనులను సత్వరమే పూర్తి చేయాలి

రామగిరి : ఏపీఏ డివిజన్‌లోని అడ్రియాల లాంగ్‌వాల్ (ఏఎల్పీ) ప్యానల్ -2 పనులను సత్వరమే పూర్తి చేసి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలనీ డైరెక్టర్లు భాస్కర్‌రావు, చంద్రశేఖర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం వారు ఏఎల్పీని సందర్శించిన వారు జీఎం బి. వీరారెడ్డి ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్ పురోగతి రెండో ప్యానల్ పనుల తీరుతెన్నులు సాంకేతిక అంశాలపై చర్చించారు. ప్యానల్ -2 పనుల్లో ఏమైన సాంకేతిక ఇబ్బందుల ఉంటే తెలుపాలనీ, పనులను వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో అండర్ గ్రౌండ్ మైన్స్ జీఎం టీవీ రావు, ప్రైవేట్ కాంట్రాక్ట్ కంపెనీ జెమ్‌కో డైరెక్టర్ బిసన్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్జీ-3 జీఎంతో మాట్లాడుతున్న డైరెక్టర్లు

మ్యాచింగ్ గ్రాంట్ చెక్కు అందజేత


చెక్కును అందజేస్తున్న జీఎం

గోదావరిఖని, నమస్తే తెలంగాణ: ఆర్జీ-1 పరిధిలోని జీడీకే-11వ గనిలో పని చేసి మృతి చెందిన వెనగంటి రామకృష్ణయ్య అనే కార్మికుడి కుటుంబానికి మ్యాచింగ్ గ్రాంట్ చెక్కును జీఎం విజయపాల్‌రెడ్డి అందజేశారు. గని ఆవరణలో గురువారం చేపట్టిన కార్యక్రమంలో ₹15,37,000 విలువ చేసే చెక్కును ఆర్జీ-1 జీఎం చేతుల మీదుగా కార్మికుడి కుటుంబ సభ్యులకు ఇచ్చారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, యాజమాన్యం నుంచి ₹7.68లక్షలు, ఉద్యోగుల నుంచి వచ్చిన ₹7.68 లక్షల కలిపి మొత్తం ఈ చెక్కును కార్మికుడి కుటుంబానికి ఇచ్చామని తెలిపారు. గనుల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకే రక్షణ చర్యలను పటిష్టం చేస్తున్నామన్నారు. విధి నిర్వహణలో అనుకోని సంఘటన లేదా సహజ మరణం, అకాల మరణం పొందిన కార్మి కుల కుటుంబాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఎంతో తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఏజెంట్ మనోహర్, మేనేజర్ రవీందర్, ఇన్‌చార్జి డీజీఎం పర్సనల్ హనుమంతరావు, టీబీజీకేఎస్ నాయకులు తిరుపతి, సంక్షేమాధికారి సారంగపాణి తదితరులున్నారు.

సీపీని కలిసిన సీఓసీ నాయకులు

ఫెర్టిలైజర్‌సిటీ: చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం గురువారం రామగుండం సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఎన్నుకున్న సీఓసీ నూతన కార్యవర్గాన్ని సీపీకి పరిచయం చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో తమవంతు పాత్ర పోషించాలని సీపీ వారికి సూచించారు. సీపీని కలిసిన వారిలో నాయకులు తూముల అశోక్‌రావు, గోలిరమణారెడ్డి, భిక్షపతి, తోట వేణు, పెంట రాజేశ్, సారయ్య, ముచ్చకుర్తి చంద్రమౌళి, రంగు శ్రీనివాస్, తిరుపతి, చంద్రశేఖర్, శివశంకర్, వీరస్వామి తదితరులున్నారు.

పాఠశాలలో సైన్స్ ఫేర్


సైన్స్ ఫేర్‌ను తిలకిస్తున్న అతిథులు

రాంమందిర్ ఏరియా: మార్కండేయ కాలనీలోని శ్రీ గాయత్రి హైస్కూల్‌లో గురువారం సైన్స్‌ఫేర్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడ చక్రపాణి, చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ అధ్యక్షుడు అశోక్ రావు, అధ్యక్షుడు గోలి రమణారావు, పెద్దపల్లి ట్రస్మా అధ్యక్షులు అంజిరెడ్డి, సమ్మారావు హాజరై విద్యార్థులు తయారు చేసిన పరికరాలను తిలకించారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సమ్మిరెడ్డి, డైరెక్టర్ తిరుపతిరెడ్డి తదితరులున్నారు.

టాస్క్‌ఫోర్స్ సీఐ బాధ్యతల స్వీకరణ


సీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న టాస్క్‌ఫోర్స్ సీఐ

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ సీఐగా నియమితులైన సాగర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎన్టీపీసీ, మామునూరులో ఎస్ఐగా పని చేసిన సాగర్‌కు ఇటీవల సీఐగా పదోన్నతి లభించగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన సీపీ దుగ్గల్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, మర్యాదపూర్వకంగా కలిశారు.

'అయుత ధర్మ దీక్ష'కు తరలిరావాలి

జ్యోతినగర్: పాత పింఛన్ విధానం సాధనే ధ్యేయంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఈ నెల 7న తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో తలపెట్టిన 'అయుత ధర్మదీక్ష'కు ఉద్యోగులు తరలిరావాలని సీపీఎస్ మం డల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శంకరయ్య, తిరుపతి కోరారు. ఈమేరకు గురువారం ఎన్టీపీసీలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఆ దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణలో లక్షా 20వేల మంది ఉద్యోగులు సీపీఎస్ పరిధిలో ఉన్నారని వివరించారు. దీక్షకు డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కానుగంటి రాజమౌళి, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు ఓదెలు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళాధర్ రెడ్డి, ఓదెలు, రాజమౌళి, సరిత, మీనాక్షి, జ్యోతి, రవీంద్రనాథ్, శంకర్, సత్యనారాయణ, రాము, మనోహర్, వెంకటరమణ, రాజేశ్వరి, స్వర్ణలత, గౌరిపార్వతి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

సీపీ దుగ్గల్‌కు ఘన సన్మానం

ఫెర్టిలైజర్‌సిటీ: నూతన సంవత్సరం సందర్భంగా రామగుండం సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్‌ను జడ్పీ సభ్యురాలు కందుల సంధ్యారాణి గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో కంటే నేరాలు తగ్గాయనీ, ముఖ్యంగా మహిళలకు రక్షణ, ఈవ్ టీజింగ్ అరికట్టడంలో చాలా కృషి చేశారని వివరించారు. షీ టీం ఏర్పాటుతో మహిళలు, విద్యార్థినులకు భద్రత ఏర్పడిందన్నారు. ఇక్కడ కుందనపల్లి సర్పంచ్ మేకల సరస్వతీ మైసయ్య, రామగుండం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఇండిబిల్లి రవీందర్, దాసరి శ్రీనివాస్, శ్రావణ్, భరత్, నవీన్ తదితరులున్నారు.


దుగ్గల్‌ను సన్మానిస్తున్న జడ్పీ సభ్యురాలు సంధ్యారాణి

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

■ టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి


మాట్లాడుతున్న మాడ నారాయణరెడ్డి

అంతర్గాం: టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు మాడ నారాయణరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని మద్దిర్యాలలో బుధవారం రాత్రి కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. గ్రామంలోని పునరావాస కాలనీలోని సమస్యలతోపాటు 18 ఏండ్లు నిండిన యువతులకు పరిహారం వర్తింపు విషయమై అధికారులతో చర్చించారనీ, గ్రామంలో పెండింగ్‌లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులను లబ్ధిదారులకు చెల్లించడంలో జాప్యం చేయరాదని అధికారుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. గ్రామంలో ఇతర సమస్యలు ఉంటే ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొదురుపాక పవన్, సర్పంచ్ భూపెల్లి లత రాజేశ్, ఎంపీటీసీ లగిశెట్టి సునీత తిరుపతి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అర్శనపెల్లి శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ జూల లింగయ్య, సింగిల్ విండో డైరెక్టర్ బోడగుంట సుభాష్, టీఆర్ఎస్‌వై మండల అధ్యక్షుడు దేవేందర్, ఉపాధ్యక్షుడు శంషొద్దీన్, బూరుగు రాజశేఖర్ గౌడ్, అంగోతు లాలు నాయక్, కోల సంతోష్ గౌడ్, బోగిరి శ్రీకాంత్, ముక్కెర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వినాయకనగర్ అభివృద్ధి కమిటీ సమావేశం

ఫెర్టిలైజర్‌సిటీ: మార్కండేయ కాలనీలోని వినాయక నగర్ అభివృద్ధి కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. వినాయక నగర్‌లోని లోఓల్టేజీ విద్యుత్ సమస్యపై చర్చించారు. లోఓల్టేజీ సమస్య పరిష్కారానికి ట్రాన్స్‌ఫార్మర్ బిగించాలని ఏఈ టీఎస్ ట్రాన్స్‌కో జనగామ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు, మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, 45వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవి, సాంబమూర్తిని వినాయక అభివృద్ధి కమిటీ సన్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. వినాయక నగర్‌లో పర్యటించాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిలుకలపల్లి రాజమౌళి, పొన్నం శ్రీనివాస్, దేవేందర్, శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, ఆర్ఎస్ మూర్తి, శంకర్, ఆడెపు రాజేశం, రమేశ్‌గౌడ్, వంగ రఘుపతి తదితరులున్నారు.

రామగుండం

ntnews.com ntpdpl.com

అందుబాటులో సబ్సిడీ జింకు

పాలకుర్తి: పాలకుర్తి మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో రైతులకు సబ్సిడీలో జింకు అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి టి. స్పందన తెలిపారు. రైతులు పట్టాపాసు బుక్కులు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో కార్యాలయంలో సంప్రదిం చాలని కోరారు.

'ఆరోగ్యలక్ష్మి' సమావేశం

అంతర్గాం: ముర్మూర్‌లో గురువారం ఆరోగ్యలక్ష్మి సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో 0-5 ఏళ్లలోపు పిల్లలకు ఈ నెల 28 నుంచి 30 తేదీల్లో పోలియో చుక్కలు వేయాలనీ, ప్రీ స్కూలు పిల్లలకు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయాలనీ, బాలింతలు, చిన్నారులకు చెందిన పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంకటి సుధాకర్, వైస్ ఎంపీపీ కొదురుపాక పవన్, అంగన్‌వాడీ నిర్వాహకురాలు పెండ్యాల విమల, హెచ్‌ఎం రవీందర్, ఏఎన్‌ఎం వసంత, ఆశ వర్కర్ జ్యోతి తదితరులున్నారు.

సంఘం అధ్యక్షురాలిగా చంద్రకళ

గోదావరిఖని టౌన్: మేదరి సంఘం మహిళా విభాగం కార్పొరేషన్ శాఖ అధ్యక్షురాలిగా పిల్లి చంద్రకళను ఏకగ్రీవంగా నియమించినట్లు ఆ సంఘం అధ్యక్షుడు సుల్వ లక్ష్మీనర్సయ్య తెలిపారు. స్థానిక మహేంద్ర సంఘం కార్యాలయంలో గురువారం లక్ష్మీనర్సయ్య అధ్యక్షతన సమావేశమయ్యారు. అధ్యక్షురాలిగా చంద్రకళ, ప్రధాన కార్యదర్శిగా పిల్లి లత, కోశాధికారిగా బొమ్మెడి స్వరూప, ఉపాధ్యక్షురాలిగా పందిల్ల నర్సమ్మ, సంయుక్త కార్యదర్శిగా స్వప్న, కార్య నిర్వాహణ కార్యదర్శులుగా బొల్లం లక్ష్మి, పిల్లి మహాలక్ష్మి, పద్మ, రాజమ్మ, సరోజన, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి, సరస్వతి, మంజులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బొల్లం రాంచందర్, నర్సయ్య, శ్రీనివాస్, శంకర్, తిరుపతి, శంకర్, లక్ష్మి తదితరులున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఫర్టిలైజర్‌సిటీ: తెలంగాణ వెలుగు సామాజిక సాంస్కృతిక, స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన 'తలా పిడికెడు బియ్యం' అనే సామాజిక కార్యక్రమం పోస్టర్‌ను సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్ తన కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు పోలీస్ శాఖ సహకారం ఉంటుందన్నారు. విద్యార్థులు, యువకులు రోజూ పిడికెడు బియ్యం సమకూర్చితే వాటిని ఆకలితో ఉన్నవారికి మురికివాడల్లోని ప్రజలకు అందిస్తామని నిర్వాహకులు చెప్పారు. ఇక్కడ దయానంద్ గాంధీ, జెట్టి రాము, గడ్డం శ్యాంకుమార్, ముప్పు యాదగిరి, శ్రీనివాస్, రవీందర్ రావు, వెంకట్, ప్రవీణ్, అఫీజ్ తదితరులున్నారు.

ఎల్కలపల్లిలో రెవెన్యూ సదస్సు

ఫర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎల్కలపల్లిలో గురువారం గ్రామ పంచాయతీ ఆవరణలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెల క్రితం జరిగిన రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణలో రైతులు పెట్టుకున్న దరఖాస్తుల్లోని వివరాలను చదివి వినిపించారు. అలాగే రెవెన్యూ అధికారులు సరి చేసి రికార్డులను రైతులకు వివరించారు. ఇక్కడ సర్పంచ్ పల్లె శ్రీనివాస్, పాలకుర్తి తహసీల్దార్ వేణుగోపాల్, వీఆర్వోలు మల్లేశం, శంకర్, మాజీ సర్పంచ్ రాగం శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ఆ కళాశాలలపై చర్య తీసుకోవాలి'

రామందిర్ ఏరియా: గోదావరిఖనిలోని పలు ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మోరె గణేశ్ డిమాండ్ చేశారు. మార్కండేయ కాలనీలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పలు ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాల యజమానులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ప్రభుత్వం నుంచి లక్షలాది రూపాయలు తీసుకుంటూ మోసం చేస్తున్నారని చెప్పారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ శాఖ అధికారులతో కుమ్మక్కై ఉపకారవేతనాలలో కుంభకోణాలు చేస్తున్నారని ఆరోపించారు. యూనివర్సిటీ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనీ, విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థిక దోపిడికి గురి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో రామకృష్ణ, నగునూరి ప్రశాంత్, ఆంజనేయులు, చింటు తదితరులు పాల్గొన్నారు.

సీఐ కలిసిన పద్మశాలి సంఘం

యైటింక్లయిన్ కాలనీ: గోదావరిఖని టూటౌన్ సీఐ చిలూకూరి వెంకటేశ్వర్లును పద్మశాలి సేవా సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం స్టేషన్‌లో సీఐకి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో దాసరి రాజమొగిలి, లింగమూర్తి, దేవనపల్లి చక్రపాణి, సాంబారి రాజేశ్, దీడ్డి లక్ష్మణ్, బండారి రాయమల్లు, రాజేశం తదితరులున్నారు.

'శివారు' అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

■ విఠల్ నగర్ పర్యటనలో
మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మేయర్

రామగుండం కార్పొరేషన్: నగరపాలక సంస్థ పరిధిలోని శివారు ప్రాంతాల అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నట్లు మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. 35వ డివిజన్ పరిధిలోని విఠల్ నగర్‌లో 14వ ఆర్థిక సంఘం నిధుల్లో నుంచి ₹ 60 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను మేయర్ గురువారం పరిశీలించి అనంతరం మాట్లాడుతూ, కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్ విఠల్ నగర్ అభివృద్ధి కోసం పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే విఠల్‌నగర్‌కు ప్రాధాన్యమిచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే సింగరేణి ప్రభావిత కాలనీగా ఉండి బ్లాస్టింగ్‌లతో దద్దరిల్లుతున్న ఇండ్లకు నష్ట పరిహారం చెల్లించేలా ఆ సంస్థ దృష్టికి తీసుకెళ్లాలనీ, కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలనే విషయాన్ని కార్పొరేటర్ తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. తొందర్లోనే సింగరేణి అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని మేయర్ హామీ ఇచ్చారు. ఇక్కడ టీఆర్‌ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు దీటి బాలరాజు, కో ఆప్షన్ సభ్యుడు చెరుకు బుచ్చిరెడ్డి, ఏఈ రమాదేవి తదితరులు ఉన్నారు.

ఈనెల చివరన
కొత్త పాస్ పుస్తకాలు

■ తహసీల్దార్ హన్మంతరావు

అంతర్గాం: భూ ప్రక్షాళన అనంతరం ఈ నెల చివరన కొత్త పాస్ పుస్తకాలు అందజేస్తా మని అంతర్గాం తహసీల్దార్ హన్మంతరావు తెలిపారు. లింగాపూర్‌లో రైతులతో గురువా రం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని రోజులుగా రికార్డుల్లో దొర్లిన తప్పులు, రికార్డుల సవరణ, ఆన్‌లైన్ పహణీ, రైతుల పేర్ల మార్పిడి తదితర అంశాలపై భూ ప్రక్షాళన చేపట్టామని వివరించారు. సేకరించిన రికార్డులు, తప్పు ఒప్పులపై గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు రైతులకు తెలిపారు. గ్రామానికి చెందిన రైతుల భూ వివరాలు స్పష్టంగా ఉన్నాయనీ, త్వరలో కొత్త పాస్ పుస్తకాలు అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అర్శనపల్లి మల్లేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు ఇరికిల్ల పద్మ, వీఆర్వో రాజయ్య, కార్యదర్శి కమల తదితరులున్నారు.

ఐక్యంగా ముందుకుసాగాలి

■ రెడ్డి సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు రాంరెడ్డి



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న రెడ్డి కులస్తులు

యైటింక్లయిన్ కాలనీ: రెడ్డి కులస్తులందరూ ఐక్యంగా ముందుకుసాగాలని సంఘం పట్టణ అధ్యక్షుడు పిన్నింటి రాంరెడ్డి కోరారు. ప్రెస్ భవన్‌లో 2018 రెడ్డి కులబాంధవుల క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి పురస్కరించుకొని ఈ నెల 12న షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో ముగ్గుల పోటీలు, 13న మహిళలు, చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమాల్లో కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఆలుగువెల్లి సంపత్‌రెడ్డి, చెరుకు ప్రభాకర్‌రెడ్డి, చిట్టెటి రాజిరెడ్డి, బెల్లంకొండ విజేందర్‌రెడ్డి, బెల్లంకొండ భాస్కర్‌రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, కంది గోపాల్ రెడ్డి, తుమ్మెటి లింగారెడ్డి, రాజమహేందర్‌రెడ్డి, ముద్దసాని సంధ్యరాణి, మందమంజుల, కాల్వ లక్ష్మి, చిట్టెటి లక్ష్మి, మారెల్లి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష



దీక్షకు మద్దతు తెలుపుతున్న కార్పొరేటర్

అంతర్గాం: రాయదండిలోని చిలుకల రామేశ్వరాలయ భూములను పరిరక్షించాలని కోరుతూ గ్రామస్తులు ఆలయ ఆవరణలో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష గురువారం మూడో రోజు కొనసాగింది. ఈ దీక్షకు సర్పంచ్ ఆముల శ్రీనివాస్, 50వ డివిజన్ కార్పొరేటర్ షమీమ్ సుల్తానాహైమద్ బాబు పాల్గొని మద్దతు పలికారు. అధికారులు వెంటనే స్పందించి అక్రమ పట్టాలను రద్దు చేయాలని వారు కోరారు. దీక్షలో ధర్మాజీ లస్మమ్మ, ఈదునూరి నర్సింగ్, మేడి సతీశ్, పల్లికొండ రాజయ్య, కూనారపు రాజ మల్లమ్మ, మేడి వసంత, వనిత, కావేరి, రాజేశ్వరి పాల్గొన్నారు.

గ్రామస్తులతో తహసీల్దార్ చర్చలు

ఆలయ భూముల విషయమై తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ హన్మంతరావు గ్రామస్తులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రామగుండం తహసీల్ కార్యాలయంలోని భూ రికార్డులను పరిశీలించామని తెలిపారు. భూ రికార్డు అసంపూర్తిగా ఉందనీ, 2001,2002లో కమ్మల నారాయణ శర్మ పేరిట వివిధ సర్వేనంబర్లలో 11.10 ఎకరాలు, చంద్రశేఖర శర్మ పేరిట 10.13ఎకరాలు ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. వారి పేరిట ఎలా వచ్చాయో పరిశీలించాల్సి ఉందనీ, దేవాదాయ శాఖ అధికారులు సందర్శిస్తేనే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

దేవుడిని దర్శించుకున్న షమీమ్‌సుల్తానా

దీక్షకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన 50వ డివిజన్ కార్పొరేటర్ షమీమ్ సుల్తానా మొదటగా ఆలయంలోని దేవుడిని దర్శించుకొని దీక్షకు మద్దతు పలికారు. ముస్లిం అయినా దేవుడిని దర్శించుకోవడంతో గ్రామస్తులు ఆమెను అభినందించారు.

స్వశక్తి సంఘాల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న కార్పొరేటర్

జ్యోతినగర్: స్వశక్తి మహిళా సంఘాల సర్వసభ్య సమావేశం ఖాజీపల్లిలో గురువారం నిర్వహించారు. గ్రామంలోని ఎన్టీపీసీ సీఎస్‌ఆర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి కార్పొరేటర్ సోమారపు లావణ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, స్వశక్తి సంఘాల సభ్యులు స్వయం ఉపాధిలో రాణించాలని పిలుపునిచ్చా రు. రుణాలు పొందిన పలువురు సభ్యులు కిరాణం దుకాణాల ఏర్పాటు, పశువుల పెంపకంతో ఆర్థికంగా రాణిస్తుండడంపై ఆమె అభినందించారు. అనంతరం స్వశక్తి సంఘాల వార్షిక నివేదికను సీఏ ప్రియదర్శిని చదివి వినిపించారు. సమావేశంలో మెప్మా సభ్యులు, 18 స్వశక్తి సంఘాలు పాల్గొన్నాయి.

గుట్కాల పట్టివేత

ఫర్టిలైజర్‌సిటీ: గోదావరిఖని నగరం లక్ష్మీనగర్‌లో నిషేధిత గుట్కాలను విక్రయిస్తున్న వెంగళ శ్రీనివాస్‌ను వన్‌టౌన్ ఎస్ఐ దేవయ్య గురువారం పట్టుకున్నారు. శ్రీనివాస్ వద్ద నుంచి రూ.5వేల విలువైన గుట్కాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, నిషేధిత గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న పద్మశాలి కులస్తులు

గోదావరిఖని టౌన్: పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్‌ను మార్కండేయ కాలనీలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో కులస్తులు గురువారం ఆవిష్కరించారు. వన్‌టౌన్‌లో ఎస్ఐగా పని చేస్తున్న శ్రీనివాస్‌రావు సీఐగా పదోన్నతి పొందగా ఆయనను సంఘం ఆధ్వర్యంలో శాలువా, పూల మాల తో సన్మానించారు. పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ఆడెపు శంకరి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి వేముల రాం మూర్తి, కోలిపాక సత్తయ్య, అందె సదానందం, బూర్ల దనంజయ్, పోరండ్ల ఆనంద్, కేపీ చంద్రయ్య, 48వ డివిజన్ కార్పొరేటర్, కోలిపాక సుజత-మల్లయ్య, మండల సత్యనారాయణ, వంగర శ్రీనివాస్, తిరుపతి, భాస్కర్, రామస్వామి పాల్గొన్నారు.

జిల్లాకు మరో ఎత్తిపోతల



- 'రాయదదండి'కి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్
- రూ. 22.18కోట్ల మంజూరు
- ఎనిమిది గ్రామాల్లో 964 ఎకరాలకు సాగు నీరు..
- అన్నదాతల్లో హర్షం
- కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

కాల్వశ్రీరాంపూర్ : సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

పెద్దపల్లి ప్రతినిధి, నమస్తే తెలంగాణ: జిల్లాలో మరో ఎత్తిపోతల పథకం నిర్మాణానికి సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కాల్వశ్రీరాంపూర్ మం డలం గంగారం వద్ద నూతన ఎత్తిపోతల నిర్మించి, అక్కడి నుంచి రాయపేట గ్రామానికి నీరు తరలించి ఎనిమిది గ్రామాల్లోని 12 కుంటలు నింపడం ప్రభుత్వ లక్ష్యం. ఈ క్రమంలో జూలపల్లి మం డలం పెద్దాపూర్ చెరువు మత్తడి నుంచి ప్రారంభమవుతున్న హుస్సేన్‌మియా వాగు జూలపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్, పెద్దపల్లి, కాల్వశ్రీరాంపూర్ మండలాల మీదుగా ప్రవహించి కాల్వశ్రీరాంపూర్ మండలం చిన్నరాతుపల్లి వద్ద మానేరునదిలో కలుస్తుంది. ప్రతి ఏటా వర్షాకాలంలో హుస్సేన్ మియా వాగుకు వచ్చే నీరు వృథాగా పోతున్నది. ప్రస్తుతం హుస్సేన్‌మియా వాగుపై గంగారం గ్రామంలో ఉన్న చెక్ డ్యాం ద్వారా కొంత నీటిని వినియోగించుకున్నప్పటికీ వృథాగా నీటిని పూర్తిగా వాడుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి ప్రత్యేక ప్రణాళిక తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. ఈ మేరకు ప్రభుత్వం అనుమతి ఇస్తూ నిధులు మంజూరు చేసింది. అయితే హుస్సేన్‌మియా వాగుపై ప్రస్తుతం గంగారం వద్ద ఉన్న చెక్ డ్యాం నుంచి రాయపేటలో ఉన్న బగుళ్లగుంటపైకి నీటిని ఎత్తిపోస్తారు. బగుళ్లగుంటపై చెక్ డ్యాం నిర్మించి, అక్కడి నుంచి నీటిని గ్రావిటి ద్వారా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని రాయపేట, లక్ష్మీపూర్, పెద్దంపేట, గంగారం, కాల్వశ్రీరాంపూర్, మల్లయ్యపల్లి, ఉషన్నపల్లి గ్రామాల్లో ఉన్న 12చెరువులు, కుంటలకు తరలించి 964ఎకరాల ఆయకట్టును స్థిరికరించనున్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం రూ. 22కోట్ల 18లక్షలు నిధులు విడుదల చేస్తూ, జీఓ నెం: 70 జారీ చేసింది. కాగా, నిధుల విడుదలకు కృషి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుతోపాటు ఐడీసీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి తదితరుల చిత్రపటాలకు రైతులు పాలాభిషేకం చేశారు. త్వరలోనే కొత్త ఎత్తిపోతల పథకం నిర్మాణానికి టెండర్లు పిలువనున్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని గంగారం హుస్సేన్‌మియా వాగు నుంచి రాయపేట బోడగుట్టపై నిర్మించ తలపెట్టిన ఎత్తిపోతల పథకానికి రూ. 22 కోట్ల18లక్షల నిధులు మంజూరు చేయించినందుకు సీఎం కేసీఆర్, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డితో పాటు మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్‌రావు, తదితర నాయకుల చిత్రపటాలకు ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, జడ్పీటీసీ లంక సదయ్య ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు. ఈ మేరకు గంగారం, పెద్దంపేటలో ముదిరాజ్ కులస్థులు , రైతులు పటాకలు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పలువురు నాయకులు మాట్లాడారు. ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి ఈ ప్రాంత వాసి అయినందున, ఇక్కడి రైతుల కష్టాలను గుర్తించి స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకుపోవడం వల్ల , సీఎం చొరవతో రాయపేట వద్ద నిర్మించ తలపెట్టిన ఎత్తి పోతల పథకానికి ఐడీసీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి నీటిపారుదల శాఖ నుంచి నిధులు మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొనుకటి మల్లారెడ్డి, సర్పంచులు ఈద సత్యనారాయణరెడ్డి, మాదాసి సతీష్, దాసరి స్వామి, ఎంపీటీసీ పొట్టాల మొండయ్య, నాయకులు బండ మల్లారెడ్డి, వెంకటాచారి, భైరం రమేశ్, నిదానపురం దేవయ్య, రేకుల రఘు, సుముఖం మల్లారెడ్డి, గొడుగు రాజకొమురయ్య, ఈర్ల ఓదెలు, ముస్కు తిరుపతి, బద్రి, బండారి సంపత్, ఓదెల రవి, రాజేశం, భూమయ్య, మారెడుగొండ సదానందం, అరెల్లి రమేశ్, పిట్టల సదయ్య, ముదిరాజ్ కులస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు పెరుగుతాయి: సీపీ



స్టార్‌పట్టీలు తొడుగుతున్న సీపీ

ఫెర్టిలైజర్‌సిటీ/జ్యోతినగర్: పదోన్నతితో బాధ్యతలు పెరుగుతాయనీ, క్రమశిక్షణతో నిర్వహించాలని రామగుండం సీపీ విక్రంజిత్ దుగ్గల్ అన్నారు. ఇటీవల హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్‌ఐలుగా పదోన్నతి పొందిన రాకం రవీందర్, అంజయ్య, స్వామికి గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ స్టార్‌ను ధరింపచేశారు. పెరిగిన బాధ్యతలతో శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడాలన్నారు. ఇక్కడ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

మంథని, నమస్తే తెలంగాణ: రామగుండం పోలీసు కమిషనరేట్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తూ డిప్యూటేషన్‌పై మంథని పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏ. సత్యనారాయణకు ఏఎస్‌ఐగా పదోన్నతి లభించింది. దీంతో మంథని సీఐ నటేష్, ఎస్ఐ ఉపేందర్‌రావు ప్రత్యేకంగా అభినందించారు.

యూనివర్సిటీలో ఎంబీఏ భవనం ప్రారంభం



భవనాన్ని ప్రారంభిస్తున్న వైస్ చాన్స్‌లర్

రాంమందిర్ ఏరియా: స్థానిక శారదానగర్‌లోని శాతవాహన యూనివర్సిటీలో నూతనంగా రూ. కోటీ 20లక్షలతో నిర్మించిన ఎంబీఏ భవనాన్ని యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ చిరంజీవులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంబీఏ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ, భవిష్యత్‌లో మిగతా కోర్సులకు నూతన భవనం నిర్మిస్తామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరానికి మరికొన్ని కొత్త కోర్సులను ప్రవేశపెడుతామనీ, యూనివర్సిటీలోని విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ సిబ్బంది వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, రిజిస్ట్రార్ కోమల్‌రెడ్డి, ప్రొఫెసర్స్ భరత్, మనోహర్, ఎన్టీపీసీ సీఎస్ఆర్ అధికారి అస్లాం, ప్రిన్సిపాల్ డా.సురేశ్‌కుమార్, అధ్యాపకులు యాట ప్రసాద్, రవికుమార్, రమేశ్, సౌజన్య, సావిత్రి, సిబ్బంది జయశంకర్, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచే జలవిహారం..

కోటిలింగాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న చీఫ్‌విప్



వెల్గటూర్ : చారిత్రక ప్రదేశం కోటిలింగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఈనెల 6న కోటిలింగాలలో శాతకర్ణి, పులోమావి పేరిట బోట్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించారు. బోట్ల ప్రారంభోత్సవానికి మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, ఈటల రాజేందర్, పర్యాటకశాఖ చైర్మన్ పేర్వారం రాములు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవం రోజున బోట్లను ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యాటకుల సందర్శనార్థం నడిపించాలన్నారు. ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఎంపీపీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి ప్రజలకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ ముల్కాల గంగారాం, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యం, నాయకులు వెంకటేశ్, గంగరాజం ఉన్నారు.